ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం


ప్రకటనలకు ( అడ్వర్టైజ్‌మెంట్ ) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

SATURDAY 03RD JANUARY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 274 COST : 3\- KHAMMAM, TELANGANA

శనివారం 03 జనవరి 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 274 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## కవిత కెసిఆర్ వదిలిన బాణమే

- అందులో అనుమానం లేదన్న కోమటిరెడ్డి
- సిఎం రేవంత్ అంటే అభిమానమని వ్యాఖ్య

హైదరాబాద్,జనవరి2 తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్ వదిలిన బాణం కవిత అని ఆయన అభివర్ణించారు. కవిత కన్ఫ్యూజన్‌లో ఉండి ప్రజలను కన్ఫ్యూజ్ చేస్తోందని వ్యంగ్యంగా అన్నారు. కవిత ఏ పార్టీలో ఉందో స్పష్టం చేయాలంటూ మంత్రి కోమటిరెడ్డి డిమాండ్ చేశారు. తన తండ్రి మీద సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలపై స్పందించిన ఆమె.. హరీష్ రావు మీద చేసిన వ్యాఖ్యలపై ఎందుకు స్పందించలేదు? అంటూ కవితను ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు.



## నేడు కొండగట్టుకు డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

### టిటిడి నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

అమరావతి,జనవరి2((అక్షరం న్యూస్)

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శనివారం తెలంగాణ రాష్ట్రంలోని కొండ గట్టు ఆంజనేయ స్వామి క్షేత్రానికి కళ్యాణ్ వెళ్లనున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు సహకారం, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో

## బీఆర్‌ఎస్ నాయకుల కళ్లలో..కడుపులో విషం

- మూసీ కాలుష్యం కంటే అదే ప్రమాదకరం
- ఫార్మా కంపెనీల వ్యర్థాలతో మూసీ కాలుష్యం.. మహిళలు గరరే దాల్చలేని దుస్థితి ఏర్పడింది
- మూసీ ప్రక్షాళన చేయాలో, వద్దో చెప్పాలి.. డీపీఆర్ సిద్ధమయ్యాక శాసనసభలో పెడతాం
- మూసీని నైట్ ఎకానమీగా మారుస్తాం.. బాపూఘాట్‌లో ప్రపంచంలోనే ఎత్తయిన గాంధీ విగ్రహం
- నార్సింగ్‌లో శివాలయం, మసీదు, సిక్‌చావ్‌నీలో గురుద్వారా, ఉప్పల్‌లో మెదక్ లాంటి చర్చి కడ్తం
- గండిపేటకు 20 టీఎంసీల గోదావరి జలాలు తరలిస్తాం.. 365 రోజులూ మూసీలో మంచినీళ్లు
- లక్షలు, కోట్ల రూపాయలు పెట్టి సోషల్ మీడియాలో నాపై దుష్ప్రచారం చేస్తున్నారు
- రియల్ ఎస్టేట్ బ్రోకర్ అంటూ బద్నాం.. మూసీ పునరుజ్జీవంపై అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, జనవరి 2 (అక్షరం న్యూస్)

మూసీలో కాలుష్యం కంటే బీఆర్‌ఎస్ నేతల కడుపులోనే ఎక్కువ విషం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. మూసీ కాలుష్యమే ప్రమాదకరం అనుకుంటున్నామని, కానీ.. వారి కడుపులో ఉన్న విషం మూసీ కన్నా ప్రమాదకరమని వ్యాఖ్యానించారు. మూసీ పునరుజ్జీవంపై ప్రభుత్వం ఏం చేస్తుందో చెప్పేందుకు తాము ప్రయత్నిస్తుంటే.. విషం కక్కుతున్నారని ఆక్షేపించారు. గొప్ప ఉద్దేశంతో మూసీ ప్రక్షాళన చేయాలనుకుంటున్నామని, ఇది నాలుగు నదుల అనుసంధానం అవుతుందని తెలిపారు. ఇందుకు ప్రపంచ స్థాయి కన్సల్టెన్సీల కోసం గ్లోబల్ టెండర్లు పిలిచామని, సింగపూర్‌కు చెందిన మూడు కంపెనీలకు బాధ్యతలు అప్పగించామని పేర్కొన్నారు. మూసీ పరివాహక ప్రాంతాన్ని నైట్ ఎకనామీగా మారుస్తామన్నారు. రియల్ ఎస్టేట్ అనేది ఒక ఇండస్ట్రీ అని, ఇండస్ట్రీకి వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని అన్నారు. బాధ్యత నెరవేరుస్తున్న తనను రియల్ ఎస్టేట్ బ్రోకర్ అంటూ దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. శు క్రవారం శాసనసభలో ప్రశ్నోత్తరాల సందరరేగా సీఎం మాట్లాడారు. "మూసీ పునరుజ్జీవంపై చర్చ జరగొద్దని, నిజాలు ప్రజలకు తెలియొద్దన్నది వారి ఉద్దేశం. కడుపు నిండా విషం.. వాళ్ల కళ్లలో చూడండి. కళ్లకు గనుక శక్తి ఉంటే, ఆ విషపు కళ్లతో చూస్తే.. మొత్తం కాలి బూడిదయ్యేటట్లు చూస్తున్నారు. ఆ విషాన్ని కప్పిపుచ్చడానికి అద్దాలు పెట్టుకున్నారు. అయినా ఆ విషపు చూపులు ప్రజలకు అర్థమవుతాయి" అని బీఆర్‌ఎస్ సభ్యులనుద్దేశించి సీఎం రేవంత్ అన్నారు. నగరాన్ని

➤ మిగతా 2వ పేజిలో..

## గూడ్స్‌కి వాహనాలపై 7.5 శాతం లైఫ్ టాక్స్

- ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్టింగ్ స్టేషన్స్ ఏర్పాటు
- వాహనసారథిలో చేరిన తెలంగాణ రాష్ట్రం
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

➤ 2వ పేజిలో..



## మూసీ ప్రణాళికపై స్పష్టత ఏదీ

- వ్యయంపైనా గందరగోళ వ్యాఖ్యలు
- నిర్వాసితులకు అన్యాయం చేస్తే అడ్డుపడతాం
- బుల్‌డోజర్లను అడ్డుకుంటామన్న హరీష్ రావు

హైదరాబాద్,జనవరి2(అక్షరం న్యూస్)

మూసీ ప్రక్షాళనకు ప్రభుత్వం ఎంత ఖర్చు చేస్తుందని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. మూసీ ప్రక్షాళనకు డబ్బులు

➤ మిగతా 2వ పేజిలో..





## ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం

### తల్లిదండ్రులకు వాట్సాప్‌లో హాల్ టిక్కెట్లు

హైదరాబాద్,జనవరి2 ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉండేందుకు తెలంగాణ ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. ఇంటర్ పరీక్షల హాల్‌టికెట్లను విద్యార్థుల తల్లిదండ్రుల వాట్సాప్‌కి పంపనున్నట్లు ఇంటర్ బోర్డు అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 25 నుంచి పరీక్షలు ప్రారంభం

➤ మిగతా 2వ పేజిలో..

## కెసిఆర్ అసెంబ్లీకి రావాల్సిందే

- రేవంత్ భాష తీరు దారుణం
- కెసిఆర్‌ను ఉరి తీయాలంటారా?
- అలా అయితే రేవంత్‌ను పదిసార్లు ఉరితీయాలి
- హరీష్ రావు బబుల్ షూటర్ మాత్రమే
- మీడియాతో చిట్‌చాట్‌లో కవిత సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్,జనవరి 2అక్షరం న్యూస్)

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రాజకీయంగా మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ సమావేశాలకు బీఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాకపోవడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. అలాగే పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్‌ను పక్కన పెట్టిన కేసీఆర్‌ను ఉరి తీయాంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కవిత తీవ్రంగా స్పందించారు. కేసీఆర్ మీద సీఎం భాష సరికాదన్నారు. కేసీఆర్‌ను ఒకసారి ఉరితీయాలంటే రేవంత్

➤ మిగతా 2వ పేజిలో..

## మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

### డీజీపీ శివధర్ రెడ్డి ముందు ముఖ్య నేత బర్సే దేవా.. లొంగుబాటు

హైదరాబాద్,జనవరి2 అక్షరం న్యూస్) మావోయిస్టు పార్టీకి మరో ఎదరుదెబ్బ తగిలింది. ఇటీవల కాలంలో అనేక మంది మావోయిస్టు నేతల పోలీసుల ఎదుట లొంగిపోయిన విషయం తెలిసిందే. పలువురు కీలక నేతలు ఎన్‌కౌంటర్‌లో మరణించడం, పార్టీ బలహీనపడటం, ఆరోగ్య సమస్యలు ఇతరత్రా కారణాలతో గత సంవత్సరం వందల్లో మావోయిస్టులు పోలీసుల ఎదుట సరెండర్ అయ్యారు. ఇది మావోయిస్టు పార్టీకి కోలుకోలేని దెబ్బే అని చెప్పుకోవచ్చు. తాజాగా మరోసారి మావోయిస్టు పార్టీకి గట్టి షాక్ తగిలింది. మరో కీలక నేత పోలీసుల ముందు లొంగిపోయారు. మావోయిస్టు ముఖ్య నేత బర్సే దేవా.. డీజీపీ శివధర్ రెడ్డి ముందు లొంగిపోయారు. దేవా మావోయిస్టు పార్టీ గెరిల్లా లిబరేషన్ ఆర్మీ చీఫ్‌గా పనిచేస్తున్నారు. మావో అధినేత హిడ్మా ఎన్‌కౌంటర్ తర్వాత మావోయిస్టు పార్టీ సాయిధ బలగాల వ్యవహారాలను బర్సే దేవా చూస్తున్నారు. హిడ్మా, బర్సే దేవా ఒకే గ్రామానికి చెందిన వారుగా గుర్తించారు. మావోయిస్టు పార్టీకి ఆయుధాల సరఫరాలో దేవా అత్యంత కీలక పాత్ర పోషించారు. ఇప్పుడు డీజీపీ ముందు దేవా లొంగిపోగా. అతడి నుంచి మౌంటెన్ ఎల్ఎంజీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దేవాతో పాటు మిల్టీ ఆపరేషన్ సభ్యులు కూడా సరెండర్ అయ్యారు. శనివారం బర్సే దేవాను మీడియా ముందుకు తీసుకువచ్చే అవకాశం ఉంది. దేవా లొంగిపోవడం, తదితర వివరాలను డీజీపీ మీడియా సమావేశంలో చెప్పనున్నట్లు తెలుస్తోంది.

# నేడు కొండగట్టుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

➤ మొదటి పేజి తరువాయి

తెలంగాణలోని కొండగట్టు ఆంజనేయ క్షేత్రానికి తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీ నిధులు మంజూరు చేసింది. టీటీడీ నుంచి రూ.35.19 కోట్ల నిధులతో సత్రం, దీక్షా విరమణ మండపం నిర్మాణాలు చేయనున్నారు. ఈ క్రమంలోపవన్ కల్యాణ్ కొండగట్టుకు వెళ్లి.. ఈ నిర్మాణాల పనులకు శంకుస్థాపన చేయనున్నారు. శనివారం ఉదయం 10గం.30ని. నుంచి 11 గం.30ని. మధ్య డిప్యూటీ సీఎం పవన్ కొండగట్టు క్షేత్రంలో పర్యటించనున్నారు. గతంలో ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకున్న పవన్.. ముక్కులు చెల్లించుకున్నారు. ఆ సమయంలో అక్కడ నిర్మాణాలకు సంబంధించిన అంశాలను అర్చకులు పవన్ కు వివరించారు. కొండగట్టు క్షేత్రంలో నిర్మాణాలపై సీఎం చంద్రబాబుతో పవన్ సమావేశమయ్యారు. టీటీడీ సహకారంతో కొండగట్టు క్షేత్రంలో నిర్మాణాలు చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సీఎం చంద్రబాబును కోరారు. చంద్రబాబు




ఆదేశాలతో టీటీడీ చైర్మన్ తో పవన్ చర్చించారు. అనంతరం రూ.35.19 కోట్లు మంజూరుకు టీటీడీ బోర్డు అంగీకారం తెలిపింది. నిధులతో కొండగట్టు ఆలయంలో దీక్ష విరమణ మండపం, 96 గదుల సత్రం నిర్మాణాలు చేపట్టనున్నారు. ఒకేసారి 2 వేల మంది భక్తులు దీక్షలు విరమించేలా మండపాన్ని నిర్మించనున్నారు. శనివారం పవన్ తో కలిసి టీటీడీ ఛైర్మన్ బి ఆర్ నాయుడు, ఎమ్మెల్సీ హరిప్రసాద్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం , టీటీడీ బోర్డు మెంబర్లు బి.ఆనందసాయి, ఇతర నేతలు పాల్గొనున్నారు. ఆలయం అభివృద్ధి పనుల శంకుస్థాపన అనంతరం జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు, శ్రేణులతో పవన్ కళ్యాణ్ సమావేశం కానున్నారు. ఆ తర్వాత ఇటీవలి తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో జనసేన మద్దతుతో గెలిచిన వారితో భేటీ అవనున్నారు. ఈ భేటీలు, సమావేశాలు కొడిమ్యాల సమీపంలోని బృందావనం రిసార్ట్లలో జరగనున్నాయి.

# గూడ్స్‌కి వాహనాలపై 7.5 శాతం లైఫ్ టాక్స్

- ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్టింగ్ స్టేషన్స్ ఏర్పాటు
- వాహనసారథిలో చేరిన తెలంగాణ రాష్ట్రం
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

హైదరాబాద్,జనవరి2 తెలంగాణ రాష్ట్రంలో మోటారు వాహనాల పన్ను విధానంలో మార్పులు చోటు చేసుకున్నాయి. శుక్రవారం రవాణా శాఖలో తెలంగాణ మోటారు వాహనాల పన్ను సవరణ చట్టంపై శాసన సభలో చర్చ జరిగింది. ఈ చర్చలో భాగంగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. 4 వీలర్ తేలికపాటి గూడ్స్ వాహనాలకు త్రైమాసిక టాక్స్ ఉండేదని ప్రస్తావించారు. రవాణా శాఖ నిపుణులతో చర్చించి గూడ్స్‌కి సంబంధించిన వాహనాలపై లైఫ్ టాక్స్ విధిస్తూ 7.5 శాతానికి అమలు చేశామని వివరించారు. ఇది కొత్తగా రిజిస్టకనేషన్ అయ్యే వాహనాలకు మాత్రమే వర్తిస్తుందని స్పష్టంచేశారు.

త్వరలో ఢిల్లీ మాదిరిగా ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్టింగ్ స్టేషన్స్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. డ్రైవింగ్ స్కూల్స్‌పై కూడా ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. కేసీఆర్ హయాంలోని పదేళ్లలో వాహన సారథిలో తెలంగాణ చేరలేదని చెప్పుకొచ్చారు. దేశంలో 29 రాష్ట్రాలు వాహన సారథిలో చేరితే తెలంగాణ మాత్రం చేరలేదని.. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రాన్ని వాహన సారథిలో చేర్చామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో రోడ్ సేఫ్టీపై సెస్ ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ,కర్ణాటక , మహారాష్ట్ర ,గుజరాత్ రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారని తెలిపారు మంత్రి పొన్నం ప్రభాకర్. ద్విచక్ర వాహనాలకు రూ.2 వేలు, లైట్ మోటార్ వాహనాలకు రూ.5 వేలు , హెవీ వాహనాలకు రూ.10 వేలు రోడ్ సేఫ్టీ సెస్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. కొత్తగా రిజిస్టర్ అయ్యే వాహనాలకు మాత్రమే రోడ్ సేఫ్టీ సెస్ విధించినట్లు వివరించారు. ఆటోలు ,ట్రాక్టర్లకు ఇది వర్తించదని స్పష్టం చేశారు. మరణాలు ఎక్కువగా రోడ్డు ప్రమాదాలతోనే జరుగు తున్నాయని తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఇటీవల ఒక ప్రకటన చేశారని ప్రస్తావించారు. జనవరి 1వ తేదీ నుంచి జనవరి 31వ తేదీ వరకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. తాము రోడ్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తామని.. విద్యార్థులు వారి తల్లిదండ్రుల్లో అవగాహన తీసుకురావాలని సూచించారు. ఇందుకోసం విద్యాశాఖ, సంక్షేమ శాఖ, పలు పాఠశాలలు పాల్గొనేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. రోడ్డు భద్రతాపై విద్యార్థులకు, ప్రతి పౌరుడుకి అవగాహన కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. యూనిసెఫ్ సహకారంతో పలు పాఠశాలల్లో చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్క్ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. తెలంగాణను రోడ్డు ప్రమాదాల రహితంగా మార్చడానికి జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేశామని వెల్లడించారు మంత్రి పొన్నం ప్రభాకర్. రాష్ట్రంలో వెయ్యి మంది రవాణా శాఖ అధికారులు ఉంటే ..1. 80 లక్షల వాహనాలు ఉన్నాయని..ఒక్కొక్కటిగా వాహనాలు పరిశీలించడం కుదరదని చెప్పుకొచ్చారు. ఎవరికీ వారే స్వయంగా వాహనాల ఫిట్‌నెస్ చూసుకోవాలని.. రోడ్డు నిబంధనలు తప్పకుండా పాటించాలని సూచించారు.

వికారాబాద్ బస్సు ప్రమాదంలో ఎవరో చేసిన తప్పిదానికి అమాయకులు చనిపోయారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖ విద్యార్థులు, ఇతర పాఠశాలల్లోని విద్యార్థులు రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు , అధికారులు, విద్యార్థులు అందరూ రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో పాల్గొనాలని మార్గనిర్దేశం చేశారు. బ్లాక్ స్పాట్‌లను నిర్మూలించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అతి వేగాన్ని కట్టడి చేసేలా కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ రోడ్ సేఫ్టీ మంత్‌పై లేఖ రాశారని ప్రస్తావించారు మంత్రి పొన్నం ప్రభాకర్. రోడ్ సేఫ్టీపై ప్రజలు, అన్ని విభాగాల అధికారులు భాగస్వామ్యం కావాలని సూచించారు. ప్రమాదాలు జరిగినప్పుడు ఏ విధంగా చర్యలు తీసుకుంటున్నామనే విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులదేనని అన్నారు. గూడ్స్ ఆటోలకు , తేలికపాటి వాహనాలకు మాత్రమే త్రైమాసిక టాక్స్ నుంచి లైఫ్ టాక్స్‌లోకి తీసుకుంటున్నట్లు వెల్లడించారు. తెలంగాణలో వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి ఈవీ పాలసీ తీసుకొచ్చామని చెప్పుకొచ్చారు. దాదాపు రూ.1000 కోట్లు టాక్స్‌ను ప్రభుత్వం నష్టపోయిందని అన్నారు. హైదరాబాద్‌లో ఈరోజు ఎయిర్ క్వాలిటీ 300 దాటిందని తెలిపారు మంత్రి పొన్నం ప్రభాకర్. ఈవీ పాలసీ ద్వారా ఎలక్ట్రిక్ వాహనాలు పెరుగుతాయని.. దీంతో కాలుష్యాన్ని అరికడుతున్నామని చెప్పుకొచ్చారు. స్క్రాప్ పాలసీ తీసుకొచ్చామని.. 15 ఏళ్లు దాటిన వాహనాలు ఈ స్క్రాప్ పాలసీలోకి వస్తాయని వెల్లడించారు.

## కెసిఆర్ అసెంబ్లీకి రావాల్సిందే

➤ మొదటి పేజి తరువాయి

రెడ్డిని పదిసార్లు ఉరి తీయాలంటూ మండిపడ్డారు. శుక్రవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో కవిత మాట్లాడుతూ.. ఈ సమావేశాలకు కేసీఆర్ వచ్చి సమాధానాలు చెప్పకపోతే బీఆర్ఎస్ పని ఖతం అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ తప్పు చేయకపోతే సభకు రావాల్సిందే అని పట్టుబట్టారు. సభకు రాకుండా పిల్ల కాకుల మీద సభా సమయాన్ని వదలొద్దంటూ హితవుపలికారు. ఈ విషయంలో ఒక కూతురుగా తన రక్తం ఉడుకుతోందన్నారు. ఉద్యమకారుడిని ఉరితీయాలని అంటే రక్తం మరుగుతోందని చెప్పారు. శాసన మండలి వద్ద మీడియాతో ఆమె చిట్‌చాట్ నిర్వహించారు. నా రాజీనామా ఆమోదం కోరేందుకు మండలికి వచ్చాను. కేసీఆర్‌పై రేవంత్ వ్యాఖ్యలు సరికాదు. కృష్ణా జలాలపై అసెంబ్లీలో కేసీఆర్ మాట్లాడి నోరు మూయించాలి. బీఆర్ఎస్ మనుగడ కొనసాగాలంటే ఆయన అసెంబ్లీకి రావాలి. నదీ జలాల అంశాన్ని పిల్లకాకుల మీద వదిలేయవద్దు. బీఆర్ఎస్‌లో బబుల్ షూటర్లకే డిప్యూటీ ఎ÷-లోర్ లీడర్ పదవులు ఇచ్చారని కవిత వ్యాఖ్యానించారు. సొంత జిల్లా మహబూబ్ నగర్‌కు రేవంత్ తెచ్చిన ప్రాజెక్టులు ఎన్ని అని ప్రశ్నించారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావును ఉద్దేశించి కవిత మరోసారి తీవ్రమైన ఆరోపణలు చేశారు. హరీష్ రావు ఒక బచ్చా అని అన్నారు. ఆయనకు ప్యాకేజీలు తీసుకోవడం తప్ప ఏం తెలుసు అంటూ హరీష్‌ను టా÷-గ్గ్÷ట్ చేస్తూ కవిత చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారింది. కేసీఆర్ సభకు రాకపోతే హరీష్ రావే అన్నీ చూసుకోవడం సరికాదని.. కేసీఆర్ సభకు వచ్చి సమాధానం చెప్పాలని కవిత వ్యాఖ్యలు చేశారు.

## ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం

➤ మొదటి పేజి తరువాయి

కానున్న నేపథ్యంలో 45 రోజుల నుంచి రెండు నెలల ముందే తల్లిదండ్రుల వాట్సప్‌నకు వారి పిల్లల హాల్‌టికెట్లను పంపనున్నారు. తద్వారా హాల్ టికెట్‌లో తప్పొప్పులను ముందే గుర్తించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లి తండ్రులు హాల్‌టికెట్‌లో ముద్రించిన వివరాలు క్షుణ్ణంగా పరిశీలించాలని, ఏమైనా తప్పులు ఉంటే సంబంధిత కళాశాల ప్రిన్సిపల్‌కి సమాచారం ఇవ్వాలని ఇంటర్ బోర్డ్ ఓ ప్రకటనలో తెలిపింది. హాల్‌టికెట్ నంబర్, పరీక్షా కేంద్రం చిరునామాతో పాటు ఏ రోజు ఏ పరీక్ష జరుగుతుందో తల్లిదండ్రులకు తెలియజెప్పడమే ప్రధాన ఉద్దేశమని పేర్కొంది. అధిక శాతం తల్లిదండ్రుల వద్ద స్మార్ట్ ఫోన్ ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది.

## 12న నింగిలోకి పీఎస్ఎల్వీ-సీ62

సూళ్లూరుపేట, జనవరి 2

బాహుబలి రాకెట్ ద్వారా అమెరికాకు చెందిన భారీ ఉగ్రప్రహం బ్లూబర్డ్ ప్రయోగంతో గతేడాదిని ఘనంగా ముగించిన ఇస్రో.. కొత్త ఏడాది ఆరంభంలోనే మరో ప్రయోగానికి సిద్ధమవుతోంది..! తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్-షార్ నుంచి ఈ నెల 12న పీఎసఎల్వీ-సీ62 రాకెట్‌ను ప్రయోగించేందుకు శాస్త్రవేత్తలు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ రాకెట్ ద్వారా భూపరిశీలన ఉపగ్రహం ఈవోఎస-ఎన్1ను కక్ష్యలోకి పంపనున్నారు. ఇప్పటికే షార్‌లోని మొదటి ప్రయోగ వేదిక వద్దనున్న పీఎసఎల్వీ ఇంటిగ్రేషన్ ఫెసిలిటీ భవనం (పిఫ్) వద్ద రాకెట్ నాలుగు దశల అనుసంధాన పనులను శాస్త్రవేత్తలు పూర్తిచేసి లాంచ్‌ప్యాడ్ దగ్గరున్న ఎంఎసటీ టవర్ వద్దకు చేర్చారు. ఈ నెల 12న ఉదయం 10.17 గంటలకు దీన్ని ప్రయోగించే అవకాశం ఉంది. మొదట 10న ప్రయోగించాలని భావించినా, సాంకేతిక కారణాలతో 12కు వాయిదా పడింది. ఈ రాకెట్ నాలుగో దశలో స్పెయిన్ చెందిన స్పానిష్ స్టార్టప్ ఆర్బిటల్ పారాడైమ్ భాగస్వామ్యంతో నిర్మించిన 25కిలోల కెస్ట్రెల్ ఇనీషియల్ డెమాన్‌స్ట్రేటర్ (కేఐడీ) క్యాప్సూల్‌ను ప్రయోగాత్మకంగా పరీక్షించనున్నారు. దీంతోపాటు మరో 18 రకాల పేలోడ్స్‌ను కూడా ఈ రాకెట్ ద్వారా కక్ష్యలోకి పంపనున్నట్లు ఇస్రో వర్గాల సమాచారం.

## మూసీ ప్రణాళికపై స్పష్టత ఏదీ

➤ మొదటి పేజి తరువాయి

ఎక్కడి నుంచి తెస్తున్నారని అడిగారు. ఒకసారి లక్ష కోట్లు అన్నారని.. మరోసారి లక్షన్నర కోట్లు అన్నారని తెలిపారు. మూసీ సుందరీకరణకు ఒరిజినల్ వ్యయమెంత అని నిలదీశారు.రెండో రోజు అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ప్రశ్నోత్తరాల సమయంలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. మూసీ సుందరీకరణ కోసం ఇప్పటివరకు ఎన్ని ఇండ్లు కూల్చివేశారని ప్రశ్నించారు. మూసీ ప్రాజెక్టులో భాగంగా నిర్వాసితులందరికీ ఇండ్లు ఇచ్చారా అని అడిగారు. ప్రాజెక్టు కోసం ఎంత ప్రైవేటు భూమిని సేకరిస్తున్నారని ప్రశ్నించారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం రూ.14.50 లక్షల చొప్పున నిర్వాసితులకు పరిహారం ఇవ్వాల్సి ఉంటుందని గుర్తుచేశారు. అలాగే 200 గజాల ఇంటి స్థలం ఇవ్వాల్సి ఉంటుందన్నారు. మరి నిర్వాసితులకు కేసీఆర్ కట్టిన డబుల్ బెడ్రూం ఇళ్లు ఇచ్చారా అని ప్రశ్నించారు. మూసీలోకి నీళ్లు తీసుకొస్తామని మంత్రి చెప్పారని హరీశ్‌రావు తెలిపారు. రెండున్నర టీఎంసీల గోదావరి జలాలను ఎక్కడి నుంచి తీసుకొస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. మల్లన్న సాగర్ నుంచి తీసుకొస్తున్నారా? లేదా గాలిలో నుంచా అని మండిపడ్డారు. మూసీ ప్రక్షాళనకు ఎంత ఖర్చు పెట్టాలని ప్రభుత్వం అనుకుంటుందో సమాధానం చెప్పాలన్నారు. మూసీలోకి మురుగునీరు రాకుండా బీఆర్ఎస్ ప్రభుత్వంలో 30కి పైగా ఎస్టీపీలు నిర్మించామని, వికారాబాద్‌లో కూడా ఎస్టీపీలు నిర్మించామని తెలిపారు. కానీ అవి ఇప్పుడు పనిచేయడం లేదన్నారు. ఇటీవల వచ్చిన మూసీ వరదలపైనా హరీశ్‌రావు అనుమానం వ్యక్తం చేశారు. అసలు జంట జలాశయాల్లోకి ఎంత వరద నీరు వస్తుందో తెలుసా అని ప్రశ్నించారు. ఒకేసారి ఉద్దేశపూర్వకంగా జలాశయాల గేట్లు ఎత్తారా అని నిలదీశారు. మూసీ పరివాహక ప్రాంతంలోని ఇండ్లను ముంచడానికే గేట్లు తెరిచారా అని అడిగారు. మూసీ సుందరీకరణ పేరుతో పేదల ఇండ్లు కూల్చివేస్తే బీఆర్ఎస్ ఊరుకోదని హెచ్చరించారు. అవసరమైతే బుల్డోజర్ల కింద పడుకుని కూల్చివేతలను అడ్డుకుంటామని స్పష్టం చేశారు.

# బీఆర్ఎస్ నాయకుల కళ్లలో..కడుపులో విషం

➤ మొదటి పేజి తరువాయి

అభివ ృద్ధి చేయడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. “మూసీ ప్రక్షాళన చేయాలా? వద్దా? ఒక్క మాటలో చెప్పండి. ఆపై తెలంగాణ ప్రజలు నిర?యం తీసుకుంటారు” అని వ్యాఖ్యానించారు.

### నిర్వాసితులందరినీ ఆదుకుంటాం..

నగరమంతా రాత్రి 9గంటలకు నిద్రపోతే.. ఆ సమయం నుంచి ఉదయం 6 గంటల దాకా మూసీ పరివాహకంలో నైట్ ఎకానమీని రివైవల్ చేస్తామని సీఎం రేవంత్ అన్నారు. ఈ ప్రాజెక్టులో భూములు/ఇళ్లు కోల్పోయే ప్రతి వారికీ నష్టపరిహారం చెల్లిస్తామని, బ్రహ్మాండమైన కాలనీలు కట్టిస్తామని చెప్పారు. దిక్కులేనోళ్లే మూసీ పక్కన ఇళ్లు కట్టుకుంటారని, మూసీలో ఉన్న దోమలు, అక్కడి వాతావరణం, శవాలు కొట్టుకొస్తుంటే ఎవరైనా అక్కడ ఉండాలనుకుంటారా? ఏ పేదలైనా ఉండాలనుకుంటారా? అని అన్నారు. మూసీ నది పరివాహక ప్రాంతంలో మంచి ఇళ్లు కట్టించి.. ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తాము చెబుతుంటే.. అలా వద్దని, పేదలు అక్కడే ఉండాలని చెబుతున్నారని తప్పుబట్టారు. ఇప్పుడు అడ్డంగా పడుకుంటామని అంటున్నవారు వర్షాలు వచ్చినప్పుడు అక్కడికి వెళ్లి ఎందుకు పడుకోలేదని ప్రశ్నించారు. “రానున్న ఐదేళ్లలో హైదరాబాద్ నగరంలో రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు చేస్తామంటుంటే.. రూ.1.5 లక్షల కాంట్రాక్ట్ ఇచ్చేశారని, రేవంత్‌రెడ్డి రూ.25 వేల కోట్లు కమీషన్ తీసుకున్నాడని అంటున్నారు. ఎంతసేపూ వాళ్లలాగే మేం ఉంటామని అనుకుంటున్నారు. కాంట్రాక్టులు ఇచ్చుడు, కమీషన్లు కొట్టుడు, లిఫ్టులు పెట్టుడు, ఇళ్లలో కనకవర్షం కురిపించుకునుడు.. జన్వాడ, మొయినాబాద్‌లో ఫామ్‌హౌసలు కట్టుకొనుడు.. ఇంతకుమించి మీరు చేసిందేముంది? మా గురించి మాట్లాడే అర్హత మీకెక్కడిది?” అంటూ రేవంత్‌రెడ్డి మండిపడ్డారు.

### డీపీఆర్ వచ్చేదాకా అంచనా వ్యయం చెప్పలేం..

డీపీఆర్‌ను కన్సల్టెంట్ ఇచ్చేదాకా అంచనా వ్యయం చెప్పలేమని సీఎం రేవంత్ అన్నారు. ఎందుక ంటే తాము 80 వేల పుస్తకాలు చదవలేదని, అంత నాలెడ్జ్ తమకు లేదని. అలా దొంగతనాలు చేయలేమని వ్యాఖ్యానించారు. మూసీ పునరుజ్జీవ పథకంలో భాగంగా మంచిరేవుల వద్ద ఉన్న 850 ఏళ్ల కిందటి కాకతీయుల నాటి శివాలయాన్ని మళ్లీ నిర్మిస్తామని చెప్పారు. ఆ పక్కనే మక్కా మసీదు ఉన్నచోట అంతర్జాతీయ స్థాయిలో మసీదు కడతామని, సిక్ చావనీ వద్ద గురుద్వారా, ఉప్పల్‌లో మెదక్ లాంటి చర్చి కడతామని అన్నారు. అంతర్జాతీయ స్థాయి వ్యాపార కేంద్రాలను అభివ ృద్ధి చేస్తామని వీటిన్నింటికీ ప్రణాళికలు చేస్తున్నామని ప్రకటించారు. ఇంకో ఏడాదిపాటు కష్టపడితే మరింత కొలిక్కి వస్తుందని, ఆ తర్వాత మొత్తం డీపీఆర్ సిద్ధమవుతుందని వెల్లడించారు. డీపీఆర్ చేతికి వచ్చాక శాసనసభలో పెడతామని, అందరి సలహాలు, సూచనలు తీసుకుంటామని అన్నారు. “మూసా, ఈసీ, గోదావరి, క ృష్ణా? నదుల అనుసంధానం జరగాల్సిన సమయం వచ్చింది. గాంధీ సరోవర్ కోసం 200 ఎకరాల భూమిని కేంద్రాన్ని అడిగాం. 55 ఎకరాలు తక్షణమే ఇస్తామని రాజ్‌నాథ్‌సింగ్ చెప్పారు. మరో 50 ఎకరాలు ఇచ్చేందుకు రక్షణ శాఖ అధికారుల కమిటీని పంపించారు. ఆ కమిటీ పరిశీలన తర్వాత భూముల కేటాయింపు జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వంతో సయోధ్య పెట్టుకుంటున్నది మీలాగా కేసుల నుంచి తప్పించుకోవడానికి కాదు. గ్రేటర్ పరిధిలోని ఎమ్మెల్యేలంతా దక్షిణ కొరియా పర్యటనకు వెళ్లిరావాలి” అని సీఎం అన్నారు.

### ఎమ్మెల్యేలందరికీ పీపీటీ ఇస్తాం..

మూసీ పునరుజ్జీవ పథకం విషయంలో ప్రభుత్వం ఓపెన్ మైండ్‌తో ఉందని, ఇందులో ఎలాంటి రహస్యం లేదని రేవంత్ తెలిపారు. “మీ సూచనలు, సలహాలు ఇవ్వడి. డీపీఆర్ సిద్ధమయ్యాక సీఎం కార్యాలయంలో ఎమ్మెల్యేలందరినీ పిలిచి.. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తాం. మన నగరాన్ని మన మే అభివ ృద్ధి చేద్దాం. సంస్క ృతిని, నదులను కాపాడుకోవడం, పెట్టుబడులను ఆకర్షించడం ప్రభుత్వ కార్యక్రమంగా ఉంది. కావాలంటే సూచనలు ఇవ్వడానికి కడుపులో విషాన్ని కొంత తగ్గించుకోండి. మందు లేకపోతే... వీళ్లందరినీ వికారాబాద్ తీసుకెళ్లి... బాగు చేయిద్దాం” అని రేవంత్ వ్యాఖ్యానించారు. ప్రపంచవ్యాప్తంగా పట్టణీకరణ జరుగుతుందని, 55 శాతం జనాభా పట్టణాల్లో నివాసం ఉంటున్నారని తెలిపారు. రాబోయే 20 ఏళ్లలో 75 శాతానికి పట్టణ జనాభా పెరగనుందన్నారు. రాష్ట్ర జనాభా 3.78 కోట్లుగా ఉంటే.. ఔటర్ రింగ్ రోడ్డు లోపల 1.34 కోట్ల జనాభా నివాసం ఉంటున్నారని పేర్కొన్నారు. ప్రపంచమంతా నగరాల విస్తరణ జరుగుతోందని, రానున్న రోజుల్లో ఔటర్ లోపల రాష్ట్రంలోని మూడో వంతు జనాభా నివాసం ఉంటుందని అన్నారు.

### ఫామ్‌హౌసల డ్రైనేజీలు కూడా గండిపేటలోకే!

వారసత్వంగా వచ్చిన జల వనరులను కాపాడుకోకుండా నాలాల కబ్జాలకు పాల్పడ్డారని సీఎం ఆరోపించారు. వాటిపై ఫామ్‌హౌసలు కట్టి వాటి నుంచి వచ్చే మురికి నీటినీ ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ రిజర్వాయర్లలోకి వదులుతున్నారని తెలిపారు. లక్షలాది మంది తాగే మంచినీటిని కలుషితం చేస్తే క్షమించేది లేదని హెచ్చరించారు. “జన్వాడలో, మొయినాబాద్‌లో ఫామ్‌హౌసలు కట్టుకున్న ఆగర్శ్రీమంతులు నాపై సోషల్ మీడియాలో విషప్రచారం చేస్తున్నారు. లక్షలు, కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి సోషల్ మీడియా ద్వారా బద్‌నాం చేశారు. మంచి సంకల్పంతో పనిచేస్తున్న ప్రభుత్వం ఎన్ని విమర్శలు వచ్చినా ఆక్రమణల్ని తొలగిస్తూ ముందుకు సాగుతుంది” అని రేవంత్ అన్నారు. గుజరాత్‌లో సబర్మతి రివర్ ఫ్రంట్ నిర్మాణంతో సుమారు 60 వేల కుటుంబాలను తరలించారని గుర్తు చేశారు. యూపీలో గంగానది ప్రక్షాళన చేశారని, ఢిల్లీ ఎన్నికల్లో యమునా నది ప్రక్షాళన చేస్తామని హామీ ఇచ్చి బీజేపీ అధికారంలోకి వచ్చిందని తెలిపారు.

# వైరా మండలంలోరైతులకు యూరియా పంపిణీ చేసిన అధికారులు





ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 2/వైరా (అక్షరం న్యూస్)

తల్లాడ మండల పరిధిలోని పుణ్యపురం, పూసలపాడు, గొల్లనపడు,లక్ష్మిపురం, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో శుక్రవారం యూరియా పంపిణీ చేశారు.వైరా మండల వ్యవసాయ శాఖ అధికారి మయన్ మంజూఖాన్ పంపిణీ కార్యక్రమం ఉదయం 6 గంటల నుండి ఏఈవోలు ముందస్తుగా గ్రామాలలో యూరియా కూపన్స్ రైతులకి డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగిందని తెలిపారు. తదనంతరం వెంటనే రైతులు సొసైటీలో యూరియా తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని మండల వ్యవసాయఅధికారి వైరా మండల తహసీల్దార్ సిహెచ్ సురేష్ ఎంపీడీఓ బి సక్రియ , వైరా సబ్ ఇన్స్పెక్టర్స్ పుష్పాల రామారావు, పవన్ లు పర్యవేక్షించారు..శుక్రవారం కూపన్స్ ద్వారా మండలంలో 1628 యూరియా బాగ్స్ ఎటువంటి అవంచనియ ఘటనలు జరగకుండా పంపిణీ చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి మయన్ మంజూఖాన్ తెలియజేసారు.. సరిపడనంత ఉన్నదని రైతులు క ృత్రిమ కొరతను దయచేసి స ృష్టించవద్దని మండల వ్యవసాయ అధికారి కోరారు. అవసరమైన రైతులు మాత్రమే యూరియా తీసుకోవాల్సిందిగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా సర్పంచులు యంగలి మరియమ్మ, ఆళ్ళ వెంకట్రావు, నూతి వెంకటేశ్వరావు, ఏఈఓలు వాసంతి, రాజేష్,కీర్తి పంచాయతీ సెక్రటరి లు గ్రామ పాలన అధికారులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్..

**కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు.**



మహబూబాబాద్ /కేసముద్రం /జనవరి 2/అక్షరం న్యూస్ :-హైదరాబాద్ గాంధీ భవన్ లో మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భుక్య మురళి నాయక్ ఆధ్వర్యంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్,బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నీలం దుర్గేష్ ముదిరాజ్ , సర్పంచులు, ఉప సర్పంచ్లు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, సుమారు 500 మంది నాయకులు, కార్యకర్తలు, శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ,రాష్ట్ర పశుసంవర్ధ,క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ,మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ ,మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ రెడ్డి,ఈ కార్యక్రమంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంటా సంజీవ రెడ్డి ,కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కంకర అయ్యప్ప రెడ్డి, ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి,డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి, మాజీ పిఎస్ఈఎస్ చైర్మన్ బండారు వెంకన్న,బండారు దయాకర్, పిసిసి మెంబర్ దస్రు నాయక్,మేకల వీరన్న యాదవ్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచులు, గ్రామ పార్టీ అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 1న వార్షిక బడ్జెట్..



2026 కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ సమావేశాలకు 2026) సిద్ధమవుతోంది. వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2026-27)గాను ఫిబ్రవరి 1వ తేదీన బడ్జెట్ ప్రవేశపెట్టాలని యోచిస్తున్నట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది. ప్రతియేటా కేంద్ర ఆర్థిక మంత్రి వార్షిక బడ్జెట్‌ను ఫిబ్రవరి ఒకటో తేదీన సమర్పిస్తారన్న విషయం తెలిసిందే. 2017 నుంచి ఫిబ్రవరి 1నే బడ్జెట్ ప్రవేశపెట్టే సంప్రదాయం కొనసాగుతోంది.

ఈ సారి కూడా అదే తేదీన బడ్జెట్ ప్రవేశపెట్టనున్నట్లు సదరు వర్గాలు వెల్లడించాయి. ఇందుకు సంబంధించి ఇప్పటి వరకూ ఎలాంటి అధికారిక ప్రకటనా రాలేదు. అదే సమయంలో బడ్జెట్ సమావేశాలకు సంబంధించిన తేదీలు కూడా ఇంకా ప్రభుత్వం ప్రకటించలేదు.

అయితే, ఈ సారి బడ్జెట్‌లో మధ్యతరగతి, రైతులు, యువత, మహిళలు, వ్యవసాయం, తయారీ రంగాలు, ఉపాధి సృష్టి వంటి అంశాలపై ద ృష్టి పెట్టే అవకాశాలు ఉన్నాయని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ బడ్జెట్‌పై అన్ని వర్గాల ప్రజలు కోటి ఆశలు పెట్టుకున్నారు.

# డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నూతన సంవత్సర కానుకగా గోడ గడియారాలను పట్టణంలో పంపిణీ చేసిన వైరా కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 2 /వైరా (అక్షరం న్యూస్)

వైరా మున్సిపాలిటీ 12 వ వార్డు నందు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు గోడ గడియారాల ను కాంగ్రెస్ నాయకులు కొప్పురావూరి శబరినాథ్,రేచర్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఇంటి ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు పోదిల హరినాథ్, కాపా మురళి క ృష?, రంగ జనార్ధన్, ముళ్ళపాటి సీతారాములు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు పమ్మి అశోక్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... వైరా మున్సిపాలిటీ పరిధిలో నూతన సంవత్సర సందర్భంగా వైరా ఎమ్మెల్యే



మాలోత్ రాందాస్ నాయక్ నాయకత్వంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ సహకారంతో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు గోడ గడియారాల ను ప్రజలకు బహుమతిగా అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రానన్న మున్సిపాలిటీ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో 20 వార్డులను 20 వార్డులను కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై వేసి కండ విజయాన్ని అందించాలని సందర్భంగా ప్రజల ఉద్దేశించి మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు వీరంశెట్టి సీతారాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఐవీ నాగేశ్వరరావు, యాన్నం నాగేంద్రావు మిట్టపల్లి శ్రీను, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేచర్ల మల్లీశ్వరి, నాళ్ళ నాగేశ్వరావు, కంభంపాటి సత్యనారాయణ, తోటకూర గోపి, రేచర్ల వెంకటేష్, రేచర్ల విశ్వనాధం, షేక్ బాబు జానీ, సన్నీ యాదవ్, తదితరులు పాల్గొన్నారు....

# అంగన్ వాడీ కేంద్రాన్ని సందర్శించిన సర్పంచ్ భూక్య ఈశ్వరమ్మ.



మహబూబాబాద్ /కేసముద్రం /జనవరి 2/అక్షరం న్యూస్ :-

కేసముద్రం మండలం, ధర్మారం తండ గ్రామపంచాయతీ పరిధిలోని ధర్మారం తండ అంగన్ వాడీ కేంద్రాన్ని శుక్రవారం ధర్మారం తండ గ్రామ సర్పంచ్ భూక్య ఈశ్వరమ్మ సందర్శించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఈశ్వరమ్మ అంగన్వాడీ కేంద్రంలోని వివిధ రిజిస్టర్ లతోపాటు స్టాకును పరిశీలించారు.అనంతరం 7 నెలల నుండి 3 సంవత్సరాల వయసు కలిగి ఉన్న బాల,బాలికల తల్లులకు బాలామ ృతం పంపించేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఈశ్వరమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్ వాడీ కేంద్రం ద్వారా గర్భిణీ స్త్రీలు,బాలింతలకు పంపిణీ చేస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఈశ్వరమ్మ, నంద్య నాయక్ దంపతులను అంగన్ వాడీ టీచర్ బానోత్ పద్మ, ఆయా బానోత్ అరుణ శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో భూక్య నంద్య నాయక్, గ్రామ ఉప సర్పంచ్ బానోత్ భాస్కర్, వార్డు సభ్యులు దేవసోత్ వసంత తోపాటు గుగులోత్ రాందాస్, దేవసోత్ వెంకన్న,గర్భిణీ స్త్రీలు, చిన్నారుల తల్లులు నునావత్ ప్రియాంక, బానోత్ సమ్మక్క,బానోత్ మంగమ్మ,బానోత్ పావని, నునావత్ దీపిక తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర కానుక డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క గోడ గడియారాలు పంపిణీ



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ జనవరి 2 వైరా (అక్షరం న్యూస్)

వైరా మున్సిపాలిటీ 13 వ వార్డు నందు తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు గోడ గడియారాల ను వైరా ఎమ్మెల్యే మాలోతూ రాందాస్ నాయక్ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు పువాళ్ళు దుర్గాప్రసాద్ ఆదేశాల మేరకు మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు 13 వార్డులోని ప్రజలకు ఇంటింటికి తిరుగుతూగడియారాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి అతిధులుగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సిరెడ్డి టౌన్ పార్టీ అధ్యక్షులు ఎదునూరి సీతారాములు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగారావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోదిల హరినాథ్, రంగ జనార్ధన్, కాపా మురళి క ృష?, కొమిరిశెట్టి శ్రీధర్, పమ్మి అశోక్, వీరంశెట్టి సీతారాములు, పెద్దపోలు లక్ష్మయ్య, మిట్టపల్లి శ్రీను, కొప్పురావూరి శబరినాథ్, కంభంపాటి సత్యనారాయణ, వార్డు నాయకు షేక్ బాబ జానీ, ముళ్లపాటి రంగారావు, రేగళ్ల శ్రీనివాసరావు, బొగ్గుల సత్తిరెడ్డి, మిరియాల శీను, పఠాన్ హైమద్ ఖాన్, గోపిశెట్టి నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ



మహబూబాబాద్ /కేసముద్రం /జనవరి 2/అక్షరం న్యూస్ :-

జిల్లా విద్యాశాఖ మహబూబాబాద్ ఆదేశం మేరకు శుక్రవారం నుండి 10వ తరగతి విద్యార్థులకు స్పెషల్ టెస్టులు నిర్వహించడం జరుగుతుంది.విద్యార్థులకు సాయంకాలం 5.30 ఉండవలసిన అవసరం ఉంది. ఈ పరిస్థితి ని ద ృష్టిలో ఉంచుకొని కేసముద్రం స్టేషన్ ఉన్నత పాఠశాల ఎస్ఎస్సి విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు బందెల రాజు స్నాక్స్ పంపిణీ చేయడం జరిగింది.విద్యార్థుల కావాల్సిన అన్ని సౌకర్యాలు అందిస్తున్న ఉన్నాము కావున వీటిని సద్వినియోగం చేసుకొని ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధం అయి తుది పరీక్షలలో మంచి ఫలితాలు సాధించాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు శ్రీనివాస్, నర్సింహారెడ్డి, క ృష?వేణి, యాదగిరి, మదన్మోహన్, శ్రీనివాసులు, సదయ్య, సురేష్, విజయ చందర్, భద్రాసింగ్, లక్ష్మి కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పీజీ కాలేజీ దగ్గర లో ఉన్నటువంటి కృష్ణ వైన్ షాప్ తొలగించాలి

**బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు**



కరీంనగర్/జమ్మికుంట/జనవరి 02/అక్షరం న్యూస్:

జమ్మికుంట పట్టణంలోని వీణవంక రోడ్లో గలక ృష? వైన్ షాప్ ను తొలగించి వేరే ప్రాంతంలో ఏర్పాటు చేయాలని బిజెపి పట్టణ అధ్యక్షులు కోలకాని రాజు అన్నారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూప్రభుత్వ డిగ్రీ, పీజీ ,జూనియర్ కళాశాల కి కేవలం 90 మీటర్ల దూరంలో, కాకతీయ స్కూల్ గేటు కి 50 మీటర్ల దూరంలో ఏర్పాటుచేయడం వలన కళాశాలకు వెళ్ళే విద్యార్థి, విద్యార్థినిలకు తాగుబోతుల ద్వారా వేదింపులు తప్పడం లేదని, అలాగే యువ విద్యార్థులు చెడు అలవాట్లకు అట్రాక్ట్ అయ్యే అవకాశం ఉందని, గీతామందిర్, కన్యకాపరమేశ్వరి గుళ్ళకు వెళ్ళే మహిళా భక్తులకు కూడా ఇబ్బందులు తప్పడం లేదని తెలిపారు, ఇప్పటికైనా రాష్ట్ర రహదారికి అనుకొని, కళాశాలలకు దగ్గర ఉన్న క ృష? వైన్ షాప్ ను వేరే చోటుకు తరలించాలని డిమాండ్ చేశారు. అనంతరం జమ్మికుంట ఎక్సైజ్ సిఐ కి పట్టణ కమిటీ తరుపున వినతి పత్రం అందజేశారు. అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలు ఉధ ృతం చేస్తామని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చ ప్రధానకార్యదర్శి ఆకుల రాజేందర్, దొంతుల రాజ్ కుమార్, రాజేష్ ఠాకుర్, కైలాసకొటి గణేష్, దాసరి రవిందర్, యాంసాని సమ్మయ్య, అప్పాల రవిందర్, కొండపర్తి ప్రవీణ్, మురికి మహేష్, ఇటుకాల స్వరూప, నిరుపమా రాణి, బచ్చు శివన్న, కొండ్లె నగేష్, దొడ్డే వేణుగోపాల్, మెరుపురి రాజు, ఉడుగుల మహేందర్, పొనగంటి రవి, తూడి రవిచందర్, ఆవాంచ వెంకటేష్, ఆకుల పోచయ్య, తిరుపతి, సిరియాల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# గోపన్ పల్లిలో మద్యం మత్తులో పగిలిన తలలు




- బెల్టు షాపులో బీరుకు రూ50 అధిక ధర
- గోపనపల్లి లో ఏరులై పారుతున్న మద్యం

శేరిలింగంపల్లి క్రైమ్ ప్రతినిధి గచ్చిబౌలి బెల్టు షాపులో బీరుకు పెంచిన 50 రూపాయల అధిక ధర గోపన్ పల్లిలో పెను వివాదానికి కారణమైంది. మద్యం మత్తులో బెల్ట్ షాపు వద్ద చోటు చేసుకున్న వివాదం పరస్పర దాడులకు వెళ్ళింది. ఈ దాడుల్లో పలువురికి తలలు పగిలి తీవ్ర గాయాలయ్యాయి. ఓవైపు ఈ దాడులపై చందానగర్ పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదు కాక మరోవైపు గోపనపల్లి లో ఏరులై పారుతున్న మద్యాన్ని కళ్లకు కట్టింది దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.

### స్థానిక యువకులు మద్యం సరిపోక బీర్ల కోసం అర్ధరాత్రి..!

గోపనపల్లిలో గురువారం రాత్రి ఓ రాజకీయ నాయకుడి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల సందర్భంగా స్థానికంగా మద్యం పార్టీ నిర్వహించారు. ఈ పార్టీలో మద్యం సేవించిన కొంతమంది స్థానిక యువకులు మద్యం సరిపోక బీర్ల కోసం అర్ధరాత్రి 2 గంటలకు గోపనపల్లి తండాలో ఉన్న బెల్టు షాపుకు వెళ్లారు. బెల్ట్ షాపులో బీర్లు తీసుకోగా షాపు యజమాని ఒక్కో బీరు కు 50 రూపాయల అదనపు ధర చెప్పాడు. ఈ విషయమై షాపు యజమాని, యువకుల మధ్య వివాదం జరిగింది. దీంతో సదరు షాపు యజమాని నానక్ రాంగూడలో ఉన్న తన కుమారులకు ఫోన్ చేసి విషయం చెప్పాడు. వెంటనే అక్కడికి చేరుకున్న యజమాని కుమారులు ఒక్కసారిగా యువకులపై దాడికి తెగబడ్డారు. పరస్పరం దాడులు చేసుకోవడంతో షాపు ధ్వంసం అయింది. ఈ దాడిలో నలుగురి తలలు పగిలి తీవ్ర గాయాలు కావడంతో వారిని వెంటనే స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. కాగా అర్ధరాత్రి 2 గంటలకు మద్యం విషయమై చోటు చేసుకున్న ఈ వివాదం గోపనపల్లిలో ఏరులై పారుతున్న మద్యాన్ని కళ్లకు కట్టింది. గోపనపల్లి ప్రధాన రహదారి మీద ఉన్న ఓ వైన్ షాపు ప్రోత్సాహంతోనే గ్రామంలో బెల్ట్ షాపులు కొనసాగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వైన్ షాపు నిర్వాహకులు కనీస నిబంధనలు పాటించకుండా షాపు ముందు ఉన్న ప్రధాన రహదారి మీద సిట్టింగ్ ఏర్పాటు చేసి మద్యం సరఫరా చేస్తుంటారని స్థానికులు వాపోతున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు పోలీసులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని విమర్శించారు.




### బెల్ట్ షాపు ముందు స్థానికుల ఆందోళన.

అర్ధరాత్రి చోటు చేసుకున్న ఈ దాడులపై శుక్రవారం ఉదయం స్థానికులు బెల్ట్ షాపు ముందు ఆందోళన చేపట్టారు. అప్పటికే షాపు యజమాని బెల్ట్ షాపును మూసివేసి అజ్ఞాతంలోకి వెళ్లగా చందానగర్ పోలీసులు షాపు వద్దకు చేరుకొని వివరాలు సేకరించారు. షాపు వెనక ఉన్న ఇంట్లో బెల్ట్ షాపు యజమాని మద్యం నిల్వ ఉంచాడని స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో చందానగర్ పోలీసులు స్థానికులతో కలిసి సదరు ఇంటికి వెళ్లి తాళం పగలగొట్టేందుకు ప్రయత్నించారు. ఇరువర్గాలపై కేసులు నమోదు.. కాగా గోపనపల్లి వివాదంపై చందానగర్ పోలీసులు ఇరు వర్గాలపై కేసులు నమోదు చేశారు. యువకులపై దాడి చేసిన బెల్ట్ షాపు నిర్వాహకులు ప్రకాష్ సింగ్ తో పాటు మరో నలుగురిపై కేసు నమోదు చేసిన పోలీసులు.. బెల్టు షాపుపై దాడి చేసి ధ్వంసం చేసిన ఘటనలో గోపన్ పల్లికి చెందిన సురేందర్ తో పాటు మరో 11 మందిపై కేసు నమోదు చేశారు.





## కోడిపందాల స్థావరాలపై తల్లాడ పోలీసుల దాడి

**ఎనిమిది మంది పేకాట రాయుళ్ల అరెస్టు**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 2/తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ మండలంలోని పాత పినపాక గ్రామంలో శుక్రవారం కోడిపందాల స్థావరాలపై తల్లాడ ఎస్సై ఎన్. వెంకటకృష? దాడి చేసి, ఎనిమిది మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు, వారి నుండి 5 బైకులు, 1500 రూపాయలు నగదు, రెండు కోడి పుంజుల ను స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు. కార్యక్రమంలో కానిస్టేబుళ్లు మురళి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పవర్ పాయింట్ ప్రెజెంట్ లో పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు






ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 2 (అక్షరం న్యూస్)

హైదరాబాద్ : ప్రజాభవన్లో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కీలక జరిగిన 'నీళ్లు-నిజాలు' అంశంపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్రెడ్డి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. కృష?-గోదావరి నదీజలాల నీటి కేటాయింపులు, బీఆర్ఎస్ ఆరోపణలపై చర్చ జరిగింది. డిప్యూటీ సీఎం మల్లు భట్టి, మంత్రులు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు,ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,కార్పోరేషన్ చైర్మన్లుతో పాటు టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు మాట్లాడుతు 2014 నుంచి నేటి వరకు కృషా?-గోదావరి నదిలో నీటి కేటాయింపులు, బీఆర్ఎ ఎస్ ప్రభుత్వం హయాంలో జరిగిన ఒప్పందాలపై సీఎం అవగాహన కల్పించారని, పంచాయతీ ఎన్నికల ఫలితాలు, రెండేళ్ల ప్రభుత్వ పనితీరుని అడిగి తెలుసుకున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, టీ పీ సి సి చీఫ్ లను కలిసి శుభాకాంక్షలు తెలిపిన ప్రణవ్ బాబు




కరీంనగర్/హుజురాబాద్/జనవరి 02/అక్షరం న్యూస్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ను హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్. వొడితల ప్రణవ్ బాబు హైదరాబాదులో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గం లో ప్రజా పాలన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మహేష్ గౌడ్ లకు వివరించానని, నియోజకవర్గ అభివృద్ధి కోసం అన్ని విధాలుగా నియోజకవర్గానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారని ప్రణవ్ బాబు తెలిపారు.

## ఓ మా నిమ్న వర్గమా



మహబూబాబాద్ /కేసముద్రం /జనవరి 2/అక్షరం న్యూస్ :-భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాల అవుతున్న నేటికీ ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ ఇలా అనేక కులాల సమూహమే నిమ్నాకులాలు అయినా మెజార్టీ అయిన మనము మైనార్టీ నిమ్న వర్గాలుగా విభజించింది ఎవరు? అని సామాజిక భావం గల యువజన నాయకుడు వర్దెల్లి రంజిత్ గౌడ్ ప్రశ్నించారు.నిమ్నా కులాల్లో భక్తి భావం వెలకట్టలేనిదని, పోరాట నేపథ్యం అమోఘం, అదుతేం అని అందులో భాగమే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్,చాకలి ఐలమ్మ, టాను నాయక్, ధర్మ బిక్షం గౌడ్, బత్తిని మొగలయ గౌడ్, పండుగ సాయన్న, మాలోజు వీరన్న ఇలా ఎందరో పోరాట యోధుల తో పాటు భవిష్యవాణి చెప్పే పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి అంతటి జ్ఞానవంతులు ఉన్న నేడు చెట్ల పంటి, పుట్టలాపంటి, బోళ్ల పంటి,బొచ్చలపంటి ఊరికి చివరగా, అభివృద్ధికి ఆమడ దూరంలో విలువేయబడ్డవాళ్ళుగా, టచ్ అబుల్, అన్ టచ్ అబుల్ లా ఉన్నారు.అంటే కారణం ఎవరు? రాజకీయ నాయకుల? మన కుల సంఘ నాయకుల? మన ఉన్నత ఉద్యోగుస్తుల? గ్రహించాలని సాక్షాత్తు ఆ భగవంతుడికి సురాపానం త్రాగించిన మహోన్నతమైన వంశస్థులై ఉండి కూడా విచ్చిన్నకారులుగా అయ్యాము అంటే కారణం ఎవరు? అని ఆత్మ పరిశీలన చేసుకోవాలని అన్నారు. బిసి రిజర్వేషన్ కోసం అసెంబ్లీలో అన్ని పార్టీ నాయకులు ఉన్నారని 9వ షెడ్యూల్లో చేర్చకుండా బీసీ రిజర్వేషన్ కోర్టు లో కొట్టివేయబడుతుందని తెలిసి కూడా మౌనం వహించి బయట కొచ్చి పార్టీ నాయకుల వైఖరి చూస్తే కత్తికి తేనె పూసి బీసీల గొంతు కోయడం దారుణం అన్నారు.అయినా ఎవరో పెట్టే భిక్ష కోసం అర్రులు చాచడం, అడుక్కోవడం బాధాకరం అందరూ ఏకమై ఐక్యమత్యం చూపిస్తే రాజ్యాధికారం సాధ్యం కానీ నేడు ఒక వర్గం వేసే బిక్ష, దానం కోసం ఎదురుచూస్తూ మందు, మాంసం, డబ్బుకై అమ్ముడు అవుతూ బానిసలుగా, భజనపరులుగా, అవుట్సోర్సింగ్ జాతి లా అవమానాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మన తాత, ముత్తాతల నాన్నల నుండి మన వరకు ఒక వర్గానికి ఊడిగం చేస్తూ జెండాలు మోస్తూ బ్రతకడం సిగ్గుచేటని అన్నారు.. న్యూ జనరేషన్ యువత మేలుకో.. ఏలుకో.. శోధించు.. సాధించు.. పరిష్కరించు అనే నినాదంతో ఐక్యమత్యంతో ముందు వెళ్లాలని రంజిత్ గౌడ్ సూచించారు.

## ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన సర్పంచ్ సీట్ల రామ్ ముదిరాజ్



ఓదెల/ పెద్దపల్లి జనవరి 02(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని గూడెం గ్రామ నూతన సర్పంచ్ చిట్ల రామ్ ముదిరాజ్ మరియు వార్డు సభ్యులు ఉప్పల ప్రశాంత్ పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలవతో సన్మానం చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ రామ్ ముదిరాజ్ ప్రజలందరూ మాపై నమ్మకం నుంచి మాకి అవకాశం కల్పించడం చాలా సంతోషకరమైన విషయం అని గ్రామాన్ని అభివృద్ధి పరిచే విషయంలో గ్రామానికి గ్రామ ప్రజలకు సహకరించాలని ఎమ్మెల్యే విజయ రమణారావు ఆదేశాలతో గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దామని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామ్ ముదిరాజ్ తో పాటు సభ్యులు ఉప్పల ప్రశాంత్ పాల్గొన్నారు

## సీఎం రేవంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు




ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 2 (అక్షరం న్యూస్)

హైదరాబాద్ : నూతన సంవత్సరం సందర్భంగా హైదరాబాద్ లోని ప్రజా భవన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని కలిసిన టీపీసీసీ జనరల్ సెక్రెటరీ నాగా సీతారాములు వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ఉపసర్పంచ్ ని సన్మానించిన కల్వకుంట్ల గోపాల్ రావు (కేజీఆర్)



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్/జనవరి-02(అక్షరం న్యూస్)

స్థానిక ఎన్నికలలో గెలుపొంది ఉపసర్పంచ్ పదవి చేపట్టిన ముస్తాబాద్ మండలం మొర్రాయి పల్లి గ్రామానికి చెందిన పల్లె ఆనంద్, బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ రైతు బంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు ను మర్యాద పూర్వకంగా కలిశారు. వారిని శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ వి మండల అధ్యక్షులు ఎండీ నవాజ్. బీ ఆర్ ఎస్ వి యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్. రాజారెడ్డి**




జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)జనవరి 02: సిపిఐ పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఖమ్మం పట్టణంలో ఈ నెల 18న జరిగే భారీ బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్. రాజారెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని కంచనపల్లి, గబ్బెట, భాంజీపేట, శ్రీమ న్నారయణపురంతో పాటు మండల కేంద్రంలో శుక్రవారం సిపిఐ పార్టీ వంద సంవత్సరాల ముగింపు ప్రచార జాత నిర్వహించారు. ఈ సందర్భంగా సిహెచ్.రాజారెడ్డి మాట్లాడుతూ ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు సిపిఐ నాయకులతో పాటు కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో తరలి వచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలనికార్యక్రమంలో కోరారు. కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు, పార్టీ మండల కార్యదర్శి కావటి యాదగిరి, సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న, ఆకుల శ్రీనివాస్, చొప్పరి సోమయ్య, కందుకూరి మల్లేష్, పసుల డానియేల్ ముప్పిడి ఎల్లయ్య, తూడి రేణుబాబు, భాషాపాక లత, గొంగళ్ల వెంకటయ్య, శ్రీను, శ్రీకాంత్, నాల్కపల్లి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్ది మోడల్ స్కూల్ ఆంగ్ల ఉపాధ్యాయుడికి 'విద్యారత్న అవార్డు'






జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్) జనవరి 02: మండలంలోని వెల్ది మోడల్ స్కూల్లో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కందగట్లగణేష్ ను ఉత్తర ప్రదేశ్ లో ని విజన్ వెల్నెస్ ఫౌండేషన్ వారు 'విద్యారత్న' అవార్డుకు ఎంపిక చేశారు. హన్మకొండ జిల్లా శాయం పేట మండలం పత్తిపాక గ్రామానికి చెందిన కందగట్ల గణేష్ గత 30 సంవత్సరాల నుండి వివిధ పాఠశాలల్లో ఆంగ్ల విద్యా బోధనతో విద్యార్థులను తీర్చిదిద్దుతూ మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఎన్నో అవార్డులు, రివార్డులు అందుకున్నాడు, మోడల్ స్కూల్ ఆవరణలో గణేష్ ను పాఠశాల ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్ శుక్రవారం 'విద్యారత్న' అవార్డును అం దజేసి అభినందించారు. అవార్డును అందజేసిన ప్రిన్సిపాల్ తో పాటు అభినందించిన సహచర ఉపాధ్యాయులకు గణేష్ క ృ తజ్ఞతలు తెలిపారు.

## టిజి ఐడిసి చైర్మన్ మువ్వా ను మర్యాదపూర్వకంగా కలిసిన.. ఏపీ ఐడిసి చైర్మన్ లీలా కృష్ణ



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 2 (అక్షరం న్యూస్)

హైదరాబాద్: బంజారాహిల్స్ లో తెలంగాణ ఇరిగేషన్ భవన్ నందు ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ చైర్మన్ లీలా క ృష? తెలంగాణ ఇరిగేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు ని మర్యాదపూర్వకం గా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువా కప్పి సన్మానించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

## రామగుండం ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ను కలిసిన హెచ్ఎంఎస్ నేతలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఇంటికి రామగుండం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంతను శుక్రవారం సాయంత్రం ఎడియం బిల్డింగ్ లో హెచ్ఎంఎస్ అనుబంధ ఎన్టిపిసి డెమోక్రటిక్ యూనియన్ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు హెచ్ఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి ఉపేందర్ ఆధ్వర్యంలో ఈ బ ృందం కలిసి పుష్పగుచ్ఛం అందించారు. నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ టి పి సి రామగుండం ఏజీఎం హెచ్ఆర్ విజయ్ కుమార్ సిగ్ధర్, ఎస్ఎంఎస్ నేతలు ఉపేందర్ సత్యనారాయణ సంజీవరావు తదితరులు ఉన్నారు

# ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం.. ప్రమాదాలను నివారిద్దాం..

- హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి..
- వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్/జనవరి 2 /వైరా (అక్షరం న్యూస్)

సమాజంలో ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎ. వరప్రసాద్ పేర్కొన్నారు. 37వ జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలు రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా వైరా రవాణా శాఖ కార్యాలయంలో వచ్చిన వాహనదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ. రోడ్డుపై ప్రయాణం చేసేటప్పుడు తప్పనిసరిగా సీట్ బెల్టు ధరించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనం నడపాలన్నారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. అనంతరం దివ్వ చక్ర వాహనాలపై. కార్లలో వివిధ వాహనాలలో వెళ్తున్న డ్రైవర్లకు అధికారులు క్షేమంగా వెళ్లాలని సూచించారు. ప్రయాణాలు చేసేటప్పుడు కుటుంబ సభ్యులను. బాధ్యతలనుగుర్తుంచుకోవాలని జాగ్రత్తగా నడపాలన్నారు. మానవ తప్పిదాలు వల్లే





అధిక ప్రమాదాలుజరుగుతున్నాయని యువత రోడ్డు భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అదేవిధంగా వాహనదారులకు సీటు బెల్టు పై అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ చేసి, లైసెన్స్ హోల్డర్స్ కు జాతీయ రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో అధికారులు వైరా,వెహికల్ ఇన్స్పెక్టర్ (ఎనోర్స్మెంట్ ఖమ్మం,), ఎల్. రాజశేఖర్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, కె స్పార్టకస్,(ట్రైని )కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, హోంగార్డు ఆలీ, సీనియర్ అసిస్టెంట్ ఉషారాణి, వీరేందర్, వైరా యూనిట్ కార్యాలయ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతుకు యూరియా అందేలా పటిష్ట చర్యలు...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- రైతులు అవసరానికి మించి యూరియా
- కొనుగోలు చేయవద్దు..
- అందుబాటులో 13 వేల 180 మెట్రిక్ టన్నుల స్టాక్, ఆందోళన అవసరం లేదు..
- కొణిజెర్ల, గోపవరం సహకార పరపతి సంఘం కార్యాలయం నందు యూరియా కేంద్రంలో కొనుగోలు ప్రక్రియను పోలీస్ కమీషనర్ తో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 2 (అక్షరం న్యూస్)



కొణిజెర్ల: సాగు చేస్తున్న ప్రతి రైతుకు యూరియా అందేలా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకున్నదని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కొణిజెర్ల మండలం కొణిజెర్ల, గోపవరం సహకార పరపతి సంఘం కార్యాలయం నందు ఏర్పాటు చేసిన యూరియా కేంద్రంలో కొనుగోలు ప్రక్రియను ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూక్షేత్ర స్థాయిలో యూరియా కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తూ యూరియా గురించి రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రైతులకు భరోసా అందిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం మొత్తం 13 వేల 180 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని కలెక్టర్ తెలిపారు. మార్క్ ఫెడ్ వద్ద 8822 మెట్రిక్ టన్నులు, ప్యాక్స్ వద్ద 917 మెట్రిక్ టన్నులు, ప్రైవేట్ డీలర్స్ వద్ద 944 మెట్రిక్ టన్నులు, గతంలో మన దగ్గర ఉన్న స్టాక్ 2495 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. మొక్కజొన్న పండించే ప్రాంతాలలో యూరియా వాడకం అధికంగా ఉంటుంది గనుక అవి అధికంగా సాగు చేసే కొణిజెర్ల, చింతకాని, బోనకల్, ముదిగొండ మండలాల్లో అధికంగా యూరియా సేల్ పాయింట్స్ ఏర్పాటుకు చేశామని, ప్రతి 2000 ఎకరాల సాగు విస్తీరా?నికి ఒక యూరియా సేల్ పాయింట్ ఉండే విధంగా చర్యలు చేపట్టామని, కొణిజెర్ల మండలంలో ఉన్న 7 సేల్ పాయింట్స్ కు అదనంగా మరో 9 సేల్ పాయింట్ లు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. యూరియా కోసం రైతులు ఏ సమయంలో రావాలో వారికి ముందస్తుగానే సమాచారం అందిస్తూ కూపన్లు కూడా జారీ చేస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అవసరమైన మేర యూరియా అందుబాటు లో ఉందని తెలిపారు. రైతులు, అధికారులకు సహకరిస్తూ వారు సూచించినసమయంలో వచ్చి యూరియా తీసుకుని వెళ్లాలని కలెక్టర్ తెలిపారు. ఒకే రైతు అతని సాగు విస్తీరా?నికి అవసరమైన దానికంటే అధికంగా యూరియా తీసుకుని వెళ్లకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు. రైతులు తమ అవసరాల కోసం మాత్రమే యూరియా తీసుకొని వెళ్లాలని, అధికంగా యూరియా వాడకం వల్ల పంట సైతం దెబ్బ తింటుందని తెలిపారు. భవిష్యత్తులో యూరియా దొరుకుతుందో లేదో అనే అనుమానంతో ప్రస్తుతం అధికంగా కొనుగోలు చేసి స్టోర్ చేసుకుంటే యూరియా యొక్క నాణ్యత దెబ్బ తిని పంట నష్టం వచ్చే అవకాశం ఉందని, రైతులు ఎవరు ప్రస్తుత అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయవద్దని రైతులకు కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ ఎం. అపూర్వ, ఏ డి ఏ కరుణశ్రీ, మండల వ్యవసాయ అధికారి బాలాజీ, కొనిజర్ల మండల తహసీల్దార్ అరుణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలు కుటుంబానికి 50 కిలోల బియ్యం వితరణ చేసిన రంగు ఆనంద్ గౌడ్

ఓదెల/ పెద్దపల్లి డిసెంబర్ 02(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని పెద్ద కొమర గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యురాలు నాగపురి కిష్టమ్మ అనారోగ్యంతో మ ృతిచెందగా విషయం తెలుసుకొని చానకొండ గ్రామానికి చెందిన రంగు ఆనంద్ గౌడ్ మ ృతరాలి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందించారు మ ృతి చెందిన నాగపురి కిష్టమ్మ గౌడ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ఆయన సందర్భంగా ఆ కుటుంబానికి ఎంతోకొంత అండగా ఆసరాగా ఉండాలనే ఉద్దేశంతో చానకొండ గ్రామానికి చెందిన గౌడ సామాజిక వర్గానికి చెందిన రంగు ఆనంద్ గౌడ్ 50 కిలోల బియ్యం కుటుంబానికి అందించి అండగా నిలిచారు ఈ సందర్భంగా మ ృతి చెందిన కిష్టమ్మ కుమారులు. నాగపురి కుమార్ నాగపురి సదయ్య నాగపురి ఎల్లయ్య మాట్లాడుతూ తమకు బియ్యం ఆర్థిక సాయం అందించిన రంగు ఆనంద్ గౌడు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ గీతా కార్మిక కుటుంబాలకు తాను అండగా ఉంటానని చెప్పడం అభినందనీయమని అన్నారు ఇలాంటి సామాజిక



సేవలు ఇంకెన్నో చేసి ప్రతి కుటుంబానికి చేయూతను అందించే విధంగా భగవంతుడు ఎప్పుడూ చల్లగా చూడాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మ ృతురాలి కుమారులు నాగపూరి కుమార్ నాగపురి సదయ్య నాగపురి ఎల్లయ్య తోపాటు మ ృతురాలు కూతురు కొడుకు రంగు రాజు. గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## ఆర్జి 1 జిఎం లలిత్ కుమార్‌ను

# మర్యాదపూర్వకంగా కలిసిన ప్రెస్ క్లబ్ కార్యవర్గం

జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గోదావరిఖని ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం శుక్రవారం ఆర్జి 1 ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ ని జియం కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా గోదావరిఖని ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా దేవరనేని మాధవరావు, ప్రధాన కార్యదర్శిగా గడ్డం శ్యామ్ కుమార్‌తో పాటు ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు, గత పాలక వర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు. సింగరేణి సంస్థలో పారిశ్రామిక సత్సంబంధాలు మరింత మెరుగుపడేందుకు పత్రికా మాధ్యమాల ద్వారా ఎల్లవేళలా సహకారం అందించాలని కోరారు.అదేవిధంగా, బొగ్గు ఉత్పత్తి మరియు ఉత్పాదకతకు సంబంధించిన వివరాలను వెల్లడిస్తూ, సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమం, వారి కుటుంబాల అభ్యున్నతి, అలాగే సంస్థ పరిసర ప్రాంతాల్లోని అభివృద్ధి, వసతుల కల్పన, చెట్ల పెంపకం, పర్యావరణ పరిరక్షణకు ఎల్లవేళలా కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ టు జియం కే.చంద్రశేఖర్, ఏజీఎం (ఐఈ) ఎ.ఆంజనేయులు, ఏసీఎంఓ, బి. అంబిక, డీజీఎం (సివిల్).కె.డి.ఎన్. వరప్రసాద్, డీజీఎం (ఫారెస్ట్రీ), బి. కర?, డీజీఎం (ఏరియా వర్క్ షాప్) జితేందర్ సింగ్, డీజీఎం (ఫైనాన్స్), ధనలక్ష్మిభాయి, డీజీఎం (ఎక్స్‌ప్లోరేషన్), టి.రమేష్, సెక్యూరిటీ ఆఫీసర్ ఎం.వీరారెడ్డి, పర్సనల్ జనరల్ మేనేజర్, ఎం.రవీందర్ రెడ్డి, డిప్యూటీ పర్సనల్ మేనేజర్, వేణు, సీనియర్ పిఓలు, శ్రావణ్ కుమార్, హనుమంతరావు, ఎస్ఓఎం (క్వాలిటీ), బి.బ్రహ్మాజి, డీజీఎం (సీఎస్పీ). యస్. నారాయణమూర్తి, నూతనంగా ఎంపికైన ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# రామగుండం నగరపాలక సంస్థలో ప్రారంభమైన స్పెషల్ డ్రైవ్

జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 2 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో నగరంలో సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ శుక్రవారం ప్రారంభమైంది. మొదటి రోజు 2 . 3 , 25, 26, 27 డివిజన్ లలో ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. అక్బర్ నగర్ , ముబారక్ నగర్ , శాలపల్లి , కృషా? నగర్ , న్యూ పోరట్ పల్లి , మల్కాపూర్ రోడ్డు , శ్రీ నగర్ కాలనీ రాజీవ్ రహదారి తదితర ప్రాంతాల్లో సామూహికంగా ఊడ్చే కార్యక్రమంతో పాటు రోడ్ల ప్రక్కన పెరిగిన పిచ్చి చెట్లు , తుప్పలను జె సి బి , బ్లేడ్ ట్రాక్టర్ల తో తొలగించారు. ఖాళీ స్థలాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి ట్రాక్టర్ లతో తరలించారు. మురుగు నీటి కాలువల్లో పూడిక తొలగించారు. బ్లీచింగ్ చల్లారు. రామగుండం రైల్వే ఓవర్ బ్రిడ్జ్ , అండర్ బ్రిడ్జ రోడ్లపై పేరుకుపోయిన దుమ్ము ను ఊడ్చి శుభ్రం చేశారు. అడిషనల్ కలెక్టర్ ( స్థానిక సంస్థలు) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ కార్యక్రమాన్ని పర్యవేక్షించగా డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి క్షేత్ర స్థాయిలో పనులు జరుగుతున్న తీరును పరిశీలించారు .నగర పాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం , సంపత్ , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎకో వారియర్స్ ప్రతినిధి మహేందర్ , మెప్మా సి ఓ లు ఊర్మిళ , శ్వేత , జవాన్లు సోమేష్ , ముదా%శీ% తిరుపతి , ఉమా మహేశ్వర్ , బండారి రవి , అశోక్ , సుగుణాకర్ , యూసఫ్ , సారయ్య , సంపత్ , దయానంద్ , ఆర్ పి లు పాల్గొన్నారు.





# మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి బుద్ధి చెప్పాలి

- **కాంగ్రెస్ ప్రభుత్వ చేతగాని పాలనను ప్రజల్లోకి తీసుకువేళ్లాలి**
- **కార్పొరేషన్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలి**
- **దిశానిర్దేశం చేసిన బీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్**

జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 2 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

రాబోవు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి బుద్ధి చెప్పాలి...కాంగ్రెస్ ప్రభుత్వ చేతగాని పరిపాలనాను ప్రజల్లోకి తీకువేళ్లాలని రామగుండం కార్పొరేషన్ పై గులాబీ జెండా ఎగురాలని, గులాబీ సైనికులు గెలుపే లక్ష్యంగా పని చేయాలని బీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుకోరుకంటి చందర్ దిశానిర్దేశం చేశారు. శుక్రవారం 8 కాలనిలో బీ.ఆర్.ఎస్ పార్టీ సమావేశం లో ఆయన మాట్లాడుతూ...అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతగాని పాలనను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు గులాబీ సైనికులు సిద్ధం కావాలని, త్వరలో జరగబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో పిలుపునిచ్చారు. అబద్ధపు హామీలకు రెండేళు ల్లరేవంత్ సర్కార్ చేతగాని పాలనను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు నాడు జాతీయ సంఘాలు పోగొట్టిన వారసత్వ ఉద్యోగాలను తొలి సీఎం కేసీఆర్ పట్టుబట్టి కారుణ్య నియామకం ద్వారా మళ్లీ అమలు చేయించి సింగరేణి సంస్థకు పురుడు పోశాడని, మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం కారుణ్య నియామకాలను రద్దు చేసేందుకు కుట్ర చేస్తుందని విమర్శించారు.అమలు కానీ ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి విధ్వంస పాలనతో రెండేళ్లు గడిపిందని, ఈ రెండేళ్లలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు.రామగుండంలో ఈ రెండేళ్లలో జరిగిన అభివృద్ధి ఏమిటో చెప్పుకోలేని స్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉందన్నారు. రామగుండం కార్పొరేషన్ కు త్వరలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీకి అనుకూలమైన ఓట్లను చీల్చేందుకు అధికారం అడ్డుపెట్టుకొని కుట్రలు చేస్తున్నారని, ఈ కుట్రలను తిప్పికొట్టేందుకు కార్యకర్తలు బాధ్యత తీసుకొని ప్రజల్లోకి వెళ్లి వివరించాలని సూచించారు. ఈనెల 10వ తేదీన మరొకసారి సమావేశమై ఎన్నికల్లో విజయం లక్ష్యంగా ముందుకు వెళ్లే విధానాలపై కార్యచరణ ప్రకటిస్తామని అన్నారు.

ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా కార్యకర్తలు మనోధైర్యం కోల్పోకుండా ఈ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి, ఇక్కడ రెండేళ్లుగా సాగుతున్న విధ్వంస పాలనకు చరమగీతం పాడాలన్నారు. అధికార బలం, ధన బలంతో ఓట్లను కొనేందుకు ప్రయత్నాలు చేస్తారని, ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజలు గమనిస్తూనే ఉన్నారని, ఈ విషయంలో కార్యకర్తలు సైనికుల పనిచేసి రామగుండం కార్పొరేషన్ లో గులాబీ జెండా ఎగిరేల కష్టపడి పనిచేయాలన్నారు.

వారి వైఫల్యాలే మన విజయానికి బాట వేస్తాయని భరోసాగా చెప్పారు. 8 వ కాలనీ బీ.ఆర్.ఎస్ ?పార్టీ

పట్టణ అధ్యక్షుడు మేడి సదానందం అధ్యక్షతనా జరిగిన సమావేశంలో మాజీ కార్పొరేటర్లు మందల కిషన్ రెడ్డి, కొంద్ర స్టాలిన్ గౌడ్, బాదే అంజలి దేవి, నాయకులు పులి రాకేష్, గూడెల్లి రామచందర్, నారాయణదాసు మారుతి ముత్యాల గౌడ్, కుమార్ నాయక్, ముక్కెర మొగిలి, దాసరి రాజమౌళి, బాలరాజు, సుజాత, స్వరూప, రోజా, రవి తదితరులు పాల్గొన్నారు.



# డ్రైవింగ్ లో సీట్ బెల్ట్ తప్పని సరి

- **జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్**
- **రోడ్డు మాసోత్సవాల సందర్భంగా వాహనాల తనిఖీ**



రాజన్న సిరిసిల్ల, జనవరి -2 (అక్షరం న్యూస్):

డ్రైవింగ్ లో సీట్ బెల్ట్ తప్పని సరిగా పెట్టుకోవాలని జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ సూచించారు. రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా రవాణా శాఖ సిబ్బంది శుక్రవారం వేములవాడ కమాన్ వద్ద కార్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ మాట్లాడుతూ.. ట్రాఫిక్, రోడ్డు భద్రతా నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలని కార్ల వాహనదారులు సీటు బెల్ట్ పెట్టుకోవాలని, మద్యం తాగి నడపవద్దని, రాంగ్ రూట్ లో వెళ్లకూడదని, మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపవద్దని సూచించారు. స్పీడ్ కంట్రోల్ లో ఉండాలని, వాహనం రివర్స్ లో వెళ్లేప్పుడు తప్పనిసరిగా వాహనం కింద, వెనుక గమనించాలని పేర్కొన్నారు. సీటు బెల్టు పెట్టుకుని వాహనాన్ని నడిపిన వారికి స్వీట్లు పంపిణీ చేశారు. సీటు బెల్ట్ ధరించకుండా వాహనాలను నడిపిన వారికి దాని ప్రాముఖ్యత గురించి తెలిపారు. వాహనాలకు వాహన భద్రతా స్టిక్కర్లు అతికించారు. సీట్ బెల్ట్ పెట్టుకొని వాహనం నడుపుతామని వాహన దారులతో రోడ్డు భద్రతా మాసోత్సవాల ప్రతిజ్ఞ చేయించారు.


ఈ కార్యక్రమంలో వేములవాడ ట్రాఫిక్ ఎస్ఐ రాజు, మోటారు వాహనాల తనిఖీ అధికారి వంశీధర్, మోటార్ వాహనాల సహాయక తనిఖీ అధికారి రజిని, పృథ్వీరాజ్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం నగరపాలక సంస్థ ముసాయిదా ఓటర్ జాబితా సరిచూసుకోండి

జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం నగర పాలక సంస్థ ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితా తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వెబ్ సైట్ %ట్ట్రజూం:T/ంవఎ.స్త్రశీజ.అఅ/జశీవతీ-జూశీత్ఖ్రశ్రీ.ఎశీ% లో అందుబాటులో ఉందని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , కమిషనర్ జె. అరుణ శ్రీ తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితా కు సంబంధించి పేర్లు / చిరునామాలపై అభ్యంతరాలు ఉన్న ఎడల రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో లిఖిత పూర్వకంగా సమర్పించాలని కోరారు.

# నూతన కార్యవర్గం ఎన్నిక



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి -02(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండలం నామపూర్ గ్రామ రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షుడు గా గన్నె భాను రెడ్డి,ఉపాధ్యక్షులు గాగూడ రాంరెడ్డి, మెంట్ల రాజురెడ్డి,గన్నె సుదర్శన్ రెడ్డి,కోశాధికారీగా బిచ్చాల రాజురెడ్డి, రైటర్ గా గూడ సంజీవ్ రెడ్డిలను సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారుఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ధన్యవాదములు తెలిపారు. సంఘ అభివృద్ధి కి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో సంఘ సభ్యులు ఉన్నారు

# హుజురాబాద్ సిఐ కరుణాకర్ కు ఘన సన్మానం

- **సిఐ కరుణాకర్ కు ఉత్తమ సేవా పథకం రావడం పట్ల పట్టణ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం.**
- **బీసీ ఆజాది ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు చిలుకమారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సన్మానం.**



కరీంనగర్/హుజురాబాద్/జనవరి 02/ అక్ష రం న్యూస్:

హుజురాబాద్ సిఐ కరుణాకర్ కు ఉత్తమ సేవా పథకం వచ్చిన సందర్భంగా సిఐ కరుణాకర్ కు ఘన సన్మానం చేసిన బీసీ ఆజాది ఫెడరేషన్ నాయకులు. హుజురాబాద్ లో మంచి సేవలు, నేరాల నియంత్రణ, రోడ్డు భద్రత, మహిళలు, పిల్లల రక్షణ, సైబర్ నేరాల నివారణ వంటి కీలక అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి హుజురాబాద్ పట్టణంలో శాంతిభద్రలు నెలకొల్పేందుకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తున్నారని గుర్తించి, రాష్ట్ర ప్రభుత్వం సిఐ కరుణాకర్ కు ఉత్తమ సేవా పథకం రావడం పట్ల హుజురాబాద్ ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు, పట్టణ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమం లో బీసీ ఆజాది ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చిలుకమారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఇప్పకాయల సాగర్, బీసీ జేఏసీ కన్వీనర్ సందెల వెంకన్న, మండల అధ్యక్షులు నడిగోటి రమేష్, ఉపాధ్యక్షులు కొలిపాక క్రాంతి కుమార్, హుజురాబాద్ 26 వార్డ్ కాంగ్రెస్ నాయకులు మంద బిక్షపతి (కె.ఆర్), ఎర్ర బజ్జ నారాయణ, పంజాల వెంకటేశ్వర్లు గౌడ్, రాజు, కందుకూరి భాస్కర్, తిరుపతి, రమేష్ తదితరులు పాల్గొని సిఐ కరుణాకర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# లోకకళ్యాణార్థం అఖండ శరణు ఘోష

జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

లోకకళ్యాణార్థం గురువారం ఎన్టీపీసీ హరిహర దేవాలయ ప్రాంగణంలోని శ్రీ అయ్యప్ప దేవాలయంలో అఖండ శరణు ఘోష మరియు ఎక్కాహం కార్యక్రమం ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ రాంపల్లి వామన శర్మ ప్రత్యక్ష పర్యవేక్షణలో హరి హర దేవాలయం, అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ తెలంగాణ రాష్ట్ర పి ఆర్ ఓ తిరుపతి ఆధ్వర్యంలో జరిగింది. ముందుగా అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించారు. గురు వారం ఉదయం నుండి నిరంతరాయంగ స్వామి వారికి జరిగే పుష్పాభిషేకం చేస్తూ శ్రీఅయ్యప్ప స్వామి నామ స్మరణతో అఖండ శరణు ఘోషతో దేవాలయ ప్రాంగనం అంత ప్రత్యేక






సంతరించుకుంది. అయ్యప్ప స్వాములు మరియు వచ్చిన ప్రతి భక్తుడు పాల్గొని వారి కొరికలని నెరవేర్చాలి అని సంకల్పం చేసుకుని స్వామి వారికి కర్పూర నీరాజనం చేసుకున్నారు. పాల్గొన్న ప్రతి ఒక్కరు తన్మయత్వానికి లోనయ్యారు. లోకకల్యాణార్థం జరిగిన ఈమహాత్కార్యంలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, రాష్ట్ర పి ఆర్ ఓ తిరుపతి, జిల్లా సభ్యులు పర్స రామస్వామి, వడ్డెపెల్లి దినేష్ స్వామి, తుమ్మ సురేష్ స్వామి, రాజయ్య స్వామి, చల్లా మణికంఠ స్వామి, దువ్వాసి నారాయణ స్వామి, యార రాము స్వామి, రమాకాంత్ స్వామి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## నేడు చర్లలో సిపిఐ ప్రచారజాతా ప్రారంభం

- ఐదు రోజులపాటు జిల్లాలో జరగనున్న జాతా.
- జాతాను ప్రారంభించనున్న సిపిఐ జాతీయ నేత డాక్టర్ కె నారాయణ.



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జనవరి 02 / అక్షరం న్యూస్ – : సిపిఐ శత వసంతోత్సవాల ముగింపు బహిరంగ సభ ఈ నెల 18న ఖమ్మంలో జరగనున్న నేపథ్యంలో సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో జనవరి 3వ తేదీ నుంచి జిల్లాలో ప్రచార జాతా చేపట్టనున్నారు. 3న చర్లలో ప్రారంభం కానున్న జాతా దుమ్ముగూడెం, భద్రాచలం, బూర్గంపాడు మండలాల్లో ప్రచారం నిర్వహించి మొదటిరోజు జాతా ముగుస్తుందని, అశ్వాపురం, మణుగూరు, పినపాక, కరకగూడెం, గుండాల, ఆళ్ళపల్లి, ఇల్లందు, టేకులపల్లి, లక్ష్మీదేవిపల్లి, పాల్వంచ, ములకలపల్లి, దుమ్ముగూడెం, అశ్వారావుపేట, అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ, చుంచుపల్లి, కొత్తగూడెం టౌన్, జూలూరుపాడు, సుజాతనగర్ మండలాల్లో ఐదురోజులపాటు జాతా జరుగనుంది. జాతాను చర్లలో సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె నారాయణ ప్రారంభించనున్నారు. సుజాతనగర్లో జాతా ముగింపు కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు హాజరుకానున్నారు. ఐదు లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు, జిల్లా నుంచి లక్ష మందిని తరలించే లక్ష్యంతో పార్టీ కార్యాచరణ రూపొందించింది.

## భద్రాచలం క్రాస్ రోడ్ వద్ద కేఎల్ఆర్ కళాశాల బస్సు బోల్తా- సుమారు 60 మంది విద్యార్థులకు గాయాలు



భద్రాద్రి కొత్త గూడెం జిల్లా/ బుర్గంపహాడ్ /జనవరి 2/అక్షరం న్యూస్ :

మండల పరిధిలోని భద్రాచలం క్రాస్ రోడ్ వద్ద శుక్రవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పాల్వంచలోని కేఎల్ఆర్ కళాశాలకు చెందిన బస్సు అకస్మాత్తుగా అదుపుతప్పి బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న సుమారు 60 మంది విద్యార్థినీ, విద్యార్థులు గాయాలపాలయ్యారు. ప్రమాద సమయంలో ఒక విద్యార్థిని బస్సులో ఇరుక్కుపోయినట్లు సమాచారం కాగా, ఆమె పరిస్థితి సీరియస్‌గా ఉన్నట్లు తెలుస్తోంది. మిగతా విద్యార్థులకు కూడా తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు వెంటనే స్పందించి వారిని సమీపంలోని ఆసుపత్రులకు ఇతర వాహనాల్లో తరలించారు. స్పష్టత రావాల్సి ఉండగా, సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ సంఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## యోగా బోధకురాలు మౌనికను సన్మానించిన ఓదెల సర్పంచ్ సతీష్



ఓదెల/ పెద్దపల్లి జనవరి 02(అక్షరం న్యూస్)

ఓదెల మండల కేంద్రానికి చెందిన తాళ్ళ చరణ్ సతీమణి గజవెల్లి మౌనిక పోత్కపల్లి ఆరోగ్యమందిర్ యోగా బోధకురాలిగా సంవత్సరం పాటు నియమించబడ్డ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఓదెల సర్పంచ్ కనికి రెడ్డి సతీష్ సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సతీష్ మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాలలో ముందు ఉండాలని గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని ఇలాంటి వ్యక్తులకు సహకరించేందుకు నా వంతు సహాయసహకారాలు అందిస్తానని ప్రతి ఒక్కరికి తప్పకుండా ఉంటాయని యోగా బోధకురాలు మౌనికను ప్రోత్సహించిన భర్త చరణ్ కూడా అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రాపెల్లి రాజయ్య పాల్గొన్నారు.

## 5న కరీంనగర్‌లో అన్ని వ్యాధులకు ఉచిత ఆపరేషన్లు



పెద్దపల్లి ప్రతినిధి జనవరి 3 అక్షరం న్యూస్‌బీ

లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు పూదరి దత్తాగౌడ్ ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని ప్రముఖ కార్పొరేట్ ఆసుపత్రిలో జనవరి 5వ తేదీ (సోమవారం) రోజున అన్ని రకాల వ్యాధులకు ఉచిత ఆపరేషన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో ముఖ్యంగా ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని వ్యాధులకు కూడా పూర్తిగా ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఇందులో క్యాన్సర్, థైరాయిడ్, గుండె, మెదడు, లివర్, కిడ్నీ, కళ్ళు, ముక్కు, చెవి, నరాల సంబంధిత వ్యాధులు, రొమ్ము గడ్డలు, చీము గడ్డలు, హెర్నియా, సెల్యులైటిస్, హైడ్రోసీల్, పిత్తాశయం, ఫిస్టులా, పైల్స్, ఫిషర్, కొవ్వు గడ్డలు, గరసేంచి సంబంధిత వ్యాధులు, చిన్న పిల్లలకు సంబంధించిన వ్యాధులతో పాటు శరీరంలోని అన్ని అవయవాలకు సంబంధించిన శస్త్రచికిత్సలు ఉచితంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆపరేషన్ చేయించుకునే రోగులకు ఉచిత భోజన వసతులు కల్పించడంతో పాటు,వ్యాధి తీవ్రతను బట్టి రెండు నుంచి మూడు రోజుల వరకు ఆసుపత్రిలో ఉంచి మెరుగైన వైద్యం అందించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలనుకునే వారు తప్పనిసరిగా ఆధార్ కార్డు కలర్ జిరాక్స్, రేషన్ కార్డు కలర్ జిరాక్స్, మూడు కలర్ ఫోటోలు తీసుకురావాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 9652664118 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## కమ్మేసిన పొగమంచు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి -02(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండలం లో శుక్రవారం పొగమంచు కమ్మేసింది. ఉదయం 9:30 గంటలైన పొగ మంచు తెరలు తొలగిపోలేదు. సూర్యుడు జాడ కనిపించలేదు. దీంతో ఉదయం పనులకు వెళ్లే రైతులు, కూలీలు, రోడ్డు వెంబడి వర్తక వ్యాపారులు అవస్థ పడ్డారు. రోడ్లపై వాహనదారులు లైట్లు వేసుకున్నా.. ముందున్న వాహనాలు కనిపించకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీనికి తోడు ఉదయం నుంచి సాయంత్రం వరకు చల్లటి ఈదురు గాలులు వీస్తుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం దిన చర్యలు ప్రారంభించే పాల వ్యాపారులు, పేపర్ బాయ్స్, చాయ్ దుకాణావాలాలు, కూరగాయల వ్యాపారులు చలిలో వణుకుతూనే పనులు ప్రారంభించుకోవల్సి వస్తున్నది

## నూతన క్యాలెండరు ఆవిష్కరణ



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి -02(అక్షరం న్యూస్ )

టీజీపేట (తెలంగాణ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం)క్యాలెండర్ ను జడ్పీ హెచ్ ఎస్ ముస్తాబాద్ లోముస్తాబాద్ మండల విద్యాధికారి నిమ్మ రాజిరెడ్డి చేతుల మీదుగా రాజన్న సిరిసిల్ల శాఖ క్యాలెండర్ ని ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో టిజిపేట సంఘ బాధ్యులు బి. పరశురాములు, ఎ. రాజశేఖర్, టి.శ్యాంసుందర్, డి.నరేష్, మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు...

## ఘనంగా పొదెం వీరయ్య జన్మదిన వేడుకలు



ములుగు/నూగూరు వెంకటాపురం/జనవరి 2/అక్షరం న్యూస్:-

రాష్ట్ర అటవీ శాఖ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, భద్రాచలం మాజీ శాసన సభ్యులు పొదెం వీరయ్య జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ర.భ అతిథి గృహం ఆవరణలో నాయకులు,పార్టీ శ్రేణులు కేకు కోసి వీరయ్య కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ.. వీరయ్య సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఆటు పోట్లను ఎదుర్కొని ఉన్నత విలువలు కలిగిన రాజకీయ నాయకుడిగా సబ్బండ వర్గాల ప్రజల మన్ననలు పొందారని ఆయనను కొనియా డారు. యువజన నాయకులు బాలసాని వేణు మాట్లాడుతూ..రాజకీయాల్లో నేటితరం యువ తకు వీరయ్య రాజకీయ జీవితం స్ఫూర్తి దాయ కమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ మరి గూడెం సర్పంచ్ సురిటి రాజేశ్వరి,కిసాన్ సెల్ నాయకులు జల్లిగంపల కళాధర్,సీనియర్ నాయకులు కాల్వ సుందర్రావు,వేల్పూరి సత్యనారాయణ,మద్దుకూరి ప్రసాద్,మాజీ ఎంపీటీసీ గార్లపాటి రవి,వార్డు మెంబర్ దర్ర రవి,అన్వర్ భాష,గార్లపాటి క్రాంతి,వేల్పూరి రాజేష్, గాందేర్ల నాగేష్,తదితరులు పాల్గొ న్నారు.

## రెయిన్బో విద్యార్థుల పొలంబాట..



రామగిరి (పెద్దపల్లి జిల్లా) జనవరి 02 అక్షరం న్యూస్:

రామగిరి మండలం కల్వచర్ల లోని రెయిన్బో ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు అనుభవాత్మక బోధన, ఫీల్డ్ ట్రిప్ లో భాగంగా సోమవారం పొలం బాట నిర్వహించారు. విద్యార్థులకు వ్యవసాయ విధానాలు వాటి ఆవశ్యకత మరియు సేంద్రియ పద్ధతులతో వ్యవసాయం, వాణిజ్య పంటలు వాటి గురించి వివరించడం జరిగింది. రైతే దేశానికి వెన్నెముక అని రైతు లేనిదే రాజ్యం లేదని కరెస్పాండంట్ వెలిశోజు శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు పొలంలో నాటు వేసారు. విద్యార్థులు రైతులతో ముచ్చటించి వివరాలు తెలుసు కున్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు మాధవి, దీప్తి స్రవంతి, అరుణ పాల్గొన్నారు.

# ఈకేవైసీ నమోదు చేసుకోని 77వేలమంది

**అయినా ప్రతినెలా బియ్యం సరఫరా**

కాకినాడ,జనవరి 2 రేషన్ కార్డుల్లో పేర్లు ఉన్నా..కొందరు మాత్రం ఎక్కడున్నారో తెలియడం లేదు. అయినా వారిపేరు మీద నెలనెలా రేషన్ సరఫరా జరిగిపోతోంది. ప్రభుత్వం కిలో బియ్యానికి రూ.46 వెచ్చిస్తోంది. ఈ లెక్కన జిల్లాలో ఈకేవైసీ పెండింగ్‌లో ఉన్న సభ్యులకు ప్రతినెలా రూ.1.64కోట్ల విలువైన బియ్యం సరఫరా చేస్తున్నారు. ఏడాదికి ఈ లెక్క రూ.20 కోట్లకు చేరుతోంది. కాకినాడ జిల్లాలో కార్డుదారులకు ప్రతినెలా 9,300 టన్నుల బియ్యం సరఫరా చేస్తున్నారు. వీరిలో ఈకేవైసీ చేసుకోని 77వేల మందికి 385 టన్నుల బియ్యం పంపిణీ చేస్తున్నారు. ఇదంతా పక్కదారి పట్టినట్లే.. ఇలా ఏడాదికి 4,620 టన్నుల బియ్యం అక్రమార్కుల పాలవుతోందని గుర్తించారు. రేషన్‌కార్డుదారులు శాశ్వతంగా ఇతర రాష్ట్రాలకు వలసవెళ్లినా, కుటుంబ సభ్యులు మరణించినా, ఇతర దేశాలకు వెళ్లిన వారికి యథావిధిగా ప్రభుత్వం ప్రతినెలా రేషన్ బియ్యం విడుదల చేస్తోంది. ఈ విధానంతో పెద్ద ఎత్తున సరకు పక్కదారి పడుతోందని, దీని అడ్డుకట్టకు కార్డులోని ప్రతి సభ్యుడు విధిగా ఈకేవైసీ నమోదు చేసుకోవాలని కేంద్రం ఆదేశించింది. గత కొన్ని నెలలుగా జిల్లాలో ఈ ప్రక్రియను ప్రారంభించారు. ఇప్పటికీ 77 వేల మంది ఈకేవైసీ పెండింగ్‌లో ఉంది. వీరు ఎక్కడున్నారనే వివరాలు తెలియడం లేదు. అయినా కార్డులోని అందరికీ ప్రతీనెలా రేషన్ పంపిణీ మాత్రం జరుగుతోంది.రేషన్‌కార్డుల్లోని సభ్యుల ఈకేవైసీకి 2025, నవంబరు 30 వరకు గడువు ఇచ్చారు. అందరూ డీలరు, గ్రామ,వార్డు సచివాలయాల్లో తప్పనిసరిగా ఈకేవైసీ చేసుకో వాలని సూచించారు. గడువులోగా ఈ ప్రక్రియ పూర్తి చేసుకోకపోతే కార్డుల్లో వారి పేర్లు తొలగిస్తామని ప్రభుత్వం ఆదేశించింది. అయినా వీరంతా ఇప్పటి వరకు పట్టించుకోలేదు. ఫలితంగా ప్రతినెలా రూ.కోట్ల విలువైన బియ్యాన్ని అక్రమార్కులు భోంచేస్తున్నారు. అలాగే వరుసగా ఆరు నెలలు రేషన్ తీసుకోక పోయినా కార్డు రద్దుకు మార్గదర్శకాలు జారీ చేసింది. జిల్లాలో ప్రతినెలా 10 శాతం కార్డుదారులు సరకులు తీసుకోవడం లేదు. వీటిని ప్రభుత్వ గణాంకాలు రుజువు చేస్తున్నాయి. దీంతోనిజమైన లబ్ధిదారులు ఉంటే.. ఈకేవైసీ తప్పనిసరిగా చేసుకునేలా అధికారులు దృష్టిసారించాల్సి ఉంది.

## గంగారంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ..పాల్గొన్న మాజీ ఎంపీపీ

- గ్రామస్తులకు చీరలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ జ్యోతి



కాల్వ శ్రీరాంపూర్/పెద్దపల్లి జిల్లా/ జనవరి 2 అక్షరం న్యూస్:తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన ప్రభుత్వం ఇందిర మహిళా శక్తి పథకం ద్వారా చీరల పంపిణిలో సర్పంచ్ రేకుల జ్యోతి అధ్యక్షతన మరియు ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని గంగారం గ్రామంలోని అర్హులైన ప్రతి మహిళకు చీరలు పంపిణీ చేశారు.అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులకు ఐకేపీ సిబ్బంది ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేడి అశోక్ గౌడ్, ఏపీఎం లవకుమార్,ఐకెపి సీసీ శారద , పంచాయతీ కార్యదర్శి షాబుద్దీన్,వార్డు సభ్యులు ఈద సత్యనారాయణ రెడ్డి, మిర్యాల మల్లేష్ ,చిక్కుల వంశీ గారు, బొజ్జ పద్మ, గుడ్ల మమత , ముస్కె కుమార్, ముస్కె స్రవంతి, చెంచల వనిత , సిఏలు ఈర్ల సుజాత, జంగిలి అరుణ మరియు మహిళా సంఘం అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో ప్రవేశాలకు కామన్ ఎంట్రన్స్ టెస్ట్ కు దరఖాస్తులు ఆహ్వానం

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- జనవరి 21, 2026 గడువు లోగా దరఖాస్తు చేసుకోవాలి
- ఫిబ్రవరి 22, 2026న ప్రవేశ పరీక్ష నిర్వహణ
- గురుకులాల ఉమ్మడి ప్రవేశ పరీక్ష పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి ప్రతినిధి, జనవరి -02 అక్షరం న్యూస్‌బీ

గురుకులాల్లో ప్రవేశాలకు కామన్ ఎంట్రన్స్ టెస్ట్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ,జనవరి 21, 2026 గడువు లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ , బీసీ, మైనారిటీ, జనరల్ గురుకుల బాలికల బాలుర పాఠశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి %ు% 6 నుంచి 9వ తరగతులలో ఖాళీ సీట్లలో ప్రవేశం కొరకు (ఇంగ్లీష్ మీడియం) దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు.ఆసక్తి గలవారు జనవరి 21 ,2026 లోపు కుల సర్టిఫికెట్ ఆదాయ సర్టిఫికెట్, ఆధార్ కార్డు బర్త్ సర్టిఫికెట్ ఫోటోతో దరఖాస్తు చేసుకోవాలని, ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 22న ఉంటుందని, వివరాలకు %ష్ట్రజూం:𝔣/స్త్రఎవ్.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% ను కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## టీజీ టెట్ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 అమలు

- నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు..
- జిల్లా ఎస్పి రోహిత్ రాజు...

భద్రాద్రి కొత్త గూడెం జిల్లా/కొత్త గూడెం /జనవరి 2 /అక్షరం న్యూస్ :

జనవరి 3 నుండి జనవరి 20 వరకు జిల్లా పరిధిలోని పరీక్ష కేంద్రాలలో నిర్వహించే టీజీ టెట్ పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 7:30 గంటల నుండి సాయంత్రం 6:00 వరకు సెక్షన్ 163 %దీచీూా% యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్షా కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు,మైకులు, డిజేలతో ఉరేగింపులు, ధర్నాలు లు, ప్రచారాలు నిర్వహించరాదని పేర్కొన్నారు. పరీక్షా సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. పరిక్షా సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తుతో పాటు ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు ప్రత్యే నిఘాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## పట్టణ ఓటర్ జాబితా పై అభ్యంతరాలను తెలియజేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- 124 వార్డులలో 2 లక్షల 58 వేల 59 ఓటర్లతో డ్రాఫ్ట్ జాబితా సిద్ధం
- జనవరి 10న తుది ఓటర్ జాబితా ప్రచురణ
- పట్టణాలలో ఓటర్ జాబితా పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి, ప్రతినిధి జనవరి-02 అక్షరం న్యూస్



పట్టణ డ్రాఫ్ట్ ఓటర్ జాబితా పై అభ్యంతరాలు ఉంటే వెంటనే సంబంధిత మున్సిపల్ కార్యాలయంలో తెలియజేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి జిల్లాలో ఉన్న 3 మున్సిపాలిటీలు (పెద్దపల్లి మంథని, సుల్తానాబాద్) 1 మున్సిపల్ కార్పొరేషన్ (రామగుండం) కలిపి మొత్తం 124 వార్డులలో 2 లక్షల 58 వేల 59 ఓటర్లతో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా సిద్ధం చేశామని అన్నారు. ప్రతి ఓటరు తమ ఓటు సరైన వార్డులో ఉందా లేదా చెక్ చేసుకోవాలని లేని పక్షంలో వెంటనే సంబంధిత మున్సిపల్ కార్యాలయంలో తమ ఫిర్యాదు నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. జనవరి 10న పట్టణ ప్రాంతాలకు సంబంధించి ఓటర్ జాబితా ప్రచురించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఓటర్ జాబితా తయారీపై జనవరి 5న మున్సిపల్ కార్యాలయాల్లో, జనవరి 6న కలెక్టరేట్ లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కమ్యూనిస్టు ఉద్యమానికి ఏ బీ బర్దన్ సేవలు చిరస్మరణీయం

- ప్రజల కోసం అంకితభావంతో పోరాడిన నేత ఏ బి బర్ధన్.
- బర్ధన్ ఆశయాలను ముందుకు తీసుకెళదాం.
- సిపిఐ జిల్లా కార్యాలయంలో ఘనంగా బర్ధన్ వర్ధంతి.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జనవరి 2 / అక్షరం న్యూస్ - : కమ్యూనిస్టు ఉద్యమానికి, ప్రజలకు ఏ బి బర్ధన్ అందించిన సేవలు చిరస్మరణీయమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి ఏ బి బర్ధన్ పదో వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తొలుత బర్ధన్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ, ఏ బి బర్ధన్ తన జీవితమంతా కార్మికులు, రైతులు, పేద ప్రజల హక్కుల కోసం అంకితభావంతో పోరాడారని, పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి, ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించిన మహానేతగా బర్ధన్ చరిత్రలో నిలిచారని అన్నారు. పార్లమెంటరీ వ్యవస్థలోనూ, ఉద్యమ రంగంలోనూ కమ్యూనిస్టు విలువలను కాపాడుతూ ముందుకు నడిపించిన నేత అని పేర్కొన్నారు. మతోన్మాద, కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా ఆయన సాగించిన పోరాటం నేటికీ ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు. బర్ధన్ బాటలో నడుస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతి కమ్యూనిస్టుపై ఉందని అన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఆయన ఆశయాలు మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన ఆవసం ఉందని, పార్టీ శ్రేణులు ప్రజల మధ్యకు వెళ్లి ఉద్యమాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా నాయకులు జి వీరాస్వామి, దమ్మాలపాటి శేషయ్య, వంగ వెంకట్, భూక్యా శ్రీనివాస్, పట్టణ నాయకులు మాచర్ల శ్రీనివాస్, ధర్మరాజు, రాములు, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణాచారి, మాతంగి లింగయ్య, మల్లయ్య, ధనలక్ష్మి, షాహీన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ను కలిసిన పంచాయతీరాజ్ మినిస్టీయల్ ఉద్యోగులు

- బోకే ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు



పెద్దపల్లి ప్రతినిధి జనవరి 2 అక్షర న్యూస్‌బీ

పెద్దపల్లి జిల్లా పంచాయతీరాజ్ మినిస్ట్రియల్ ఉద్యోగుల అసోసియేషన్ నాయకులు శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను మర్యాదపూర్వకంగా కలుసుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు రంగు రవి, గౌరవ అధ్యక్షులు ఎం. రమేష్, ప్రధాన కార్యదర్శి మనోహర్ రెడ్డి, పూర?చంద్ర రావు, కరుణాకర్, సాదిక్ పాషా, ఎల్లయ్య, తాజుదీన్, రామక ృష?, కోటేష్, రమణ నరేందర్, రాజ కొమురయ్య, డి. రవి, ఏ. శివకుమార్ పాల్గొన్నారు.ఈ సమావేశంలో ఉద్యోగుల సంక్షేమం, కార్యాలయాల పనితీరుకు సంబంధించి పలు అంశాలను కలెక్టర్ ద ృష్టికి తీసుకువచ్చారు..

## మొబైల్ ఫోన్ అప్పగించిన పోలీసులు



కాల్వ శ్రీరాంపూర్/పెద్దపల్లి జిల్లా/ జనవరి 2 అక్షరం న్యూస్:

పోగొట్టుకున్న ఫోన్ ని సిఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి బాధితునికి అప్పగించిన పోలీసులు కాల్వ శ్రీరాంపూర్ స్టేషన్ అదే గ్రామానికి చెందిన కంధుల సురేష్ అనే వ్యక్తి ఫోన్ పోగొట్టుకోవడం తో కాల్వ శ్రీరాంపూర్ పోలీసు వారికి కంప్లైంట్ చేయగా పోలీసులు సిఈఐఆర్ పోర్టల్ లో వివరాలు నమోదు చేసి ఫోన్ ని గుర్తించి శుక్రవారం శ్రీరాంపూర్ పోలీసులు బాధితునికి ఫోన్ ని అందజేశారు.ఈ సందర్భంగా కాల్వ శ్రీరాంపూర్ పోలీసులు మాట్లాడుతూ ఎవరైనా వారి యొక్క సెల్ ఫోన్ ను పోగొట్టుకున్నా,దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరాలు సిఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోగలరని ఈ పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని ఇట్టి అవకాశం ని ప్రజలు అందరు సద్వినియోగం చేసుకోగలరని సూచించనైనది. అదేవిధంగా ఎవరికైనా మొబైల్ ఫోన్స్,అనుమానిత వస్తువులు, లేదా ఇతర విలువైన వస్తువులు గాని దొరికినట్లైతే వాటిని పోలీస్ స్టేషన్లో అప్పగించాలన్నారు.

# కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్‌కు జన్మదిన శుభాకాంక్షలు

**•వైరా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్**
**•దివెల కృష్ణయ్య**

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 2 తల్లాడ (అక్షరం న్యూస్)

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ విజయ్ కుమార్ మరెన్నో జన్మదినం వేడుకలు జరుపుకోవాలని జన్మదిన శుభాకాంక్షలు వైరా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దివెల క ృష?య్య తెలియజేశారు. నేడు శనివారం సత్తుపల్లి





ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ భర్త అయిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ విజయ్ జన్మదిన సందర్భంగా దివెల క ృష?య్య మాట్లాడుతూ.. పార్టీ సిద్ధాంతాల కోసం పరితపించే వ్యక్తి అని వడిదడుగులు ఎదురైనా నిబంధనలతో పార్టీని మరియు అతని నమ్ముకున్న కార్యకర్తల కోసం పరితపించే వ్యక్తిని కొనియాడారు. రాష్ట్ర నాయకులు మట్జా దయానంద్ భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు లభించాలని ఆకాంక్షించారు. ఆయనకు ఆయురారోగ్యాలు అష్ట ఐశ్వర్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

# స్కూల్ బస్ బోల్తా పై విచారం వ్యక్తం చేసిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్





**గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్కు మంత్రి పొన్నం ఆదేశం**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 2 (అక్షరం న్యూస్)

ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం గణేషన్ పాడు గ్రామ సమీపంలో వివేకానంద స్కూల్ బస్సు బోల్తా పై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విచారం వ్యక్తం చేశారు. ఘటనకు గల కారణాలపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురశెట్టి తో ఫోన్ లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరిమితికి మించి స్కూల్ బస్సులో విద్యార్థులను తీసుకెళ్లడం పై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాదానికి కారణమైన స్కూల్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గాయపడిన విద్యార్థులకు నాణ్యమైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్ లో జరగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని రవాణా శాఖ అధికారులను ఆదేశించారు.



# సిపిఐ వందేళ్ల ఉత్సవసభకు ఉప్పెనలా కదలిరావాలి




**•18న ఖమ్మంలో జరగనున్న సభ ప్రజా ఉద్యమాలకు మరింత ప్రేరణ.**
**•ప్రతిగడప నుంచి సిపిఐ శతాబ్ది ఉత్సావాలకు తరలి రావాలి.**
**•ఖమ్మం బహిరంగసభ ప్రచార గోడప్రతులను విడుదల చేసిన నాయకులు.**
**•సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.**

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జనవరి 2 / అక్షరం న్యూస్ - : సిపిఐ శతవసంతాల ముగింపు వేడుకలను పురస్కరించుకొని ఈ నెల 18న జరగనున్న భారీ బహిరంగ సభకు జిల్లా ప్రజలు ఉప్పెనలా కదలిరావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్'లో శుక్రవారం వేడుకలకు సంబందించిన ప్రచార గోడ ప్రతులను ప్రదర్శించి విడుదల చేశారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ వందేళ్ల ఉత్చవ సభను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని, ఐదు లక్షల మందితో ప్రజా ప్రదర్శన, కళా ప్రదర్శనలు నిర్వహిస్తున్నామన్నారు. జాతీయ, అంతర్జాతీయ కమ్యూనిస్టు నాయకత్వం ఈ సభలో పాల్గొంటారని తెలిపారు. బహిరంగ సభ విజయవంతం అయ్యేందుకు ఈ నెల 3 నుంచి 7 వరకు జిల్లా వ్యాపితంగా ప్రచారజాతా చేపట్టబోతున్నట్లు తెలిపారు. సిపిఐ జాతీయ నాయకులు, పార్టీ కంట్రోల్ కమిషన్ కేంద్ర చైర్మన్ డాక్టర్ కె నారాయణ ప్రచారజాతాను చర్లలో ప్రారంభిస్తారని, 7న సుజాతనగర్లో జరిగే జత ముగింపు సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిధులుగా హాజరవుతున్నారని తెలిపారు. సిపిఐ వందేళ్ల చరిత్ర ప్రజల పోరాటాలతో ముడిపడి ఉందని, కార్మికులు, రైతులు, పేదల హక్కుల కోసం సాగిన ఉద్యమాలే పార్టీకి అసలైన బలం అని పేర్కొన్నారు. దేశంలో పెరుగుతున్న ఆర్థిక అసమానతలు, కార్పొరేట్ దోపిడీకి వ్యతిరేకంగా సిపిఐ ఉద్యమం మరింత బలపడేందుకు వందేళ్ల ఉత్సావాలు దోహదపడతాయన్నారు. జనవరి 18న ఖమ్మంలో జరగనున్న బహిరంగ సభ చారిత్రకంగా నిలవనుందని, సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. వందేళ్ల ఉత్సవాలు కేవలం వేడుకలు కాకుండా భవిష్యత్ పోరాటాలకు దిశానిర్దేశం కావాలని అన్నారు. ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త ఈ సభను జయప్రదం చేయాల్సిన బాధ్యత వహించాలని సూచించారు. సిపిఐ వందేళ్ల ఉత్సవాలు ప్రజా ఉద్యమాలకు నూతన ఉత్సాహం నింపుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జి వీరాస్వామి, దమ్మాలపాటి శేషయ్య, వంగ వెంకట్, భూక్యా శ్రీనివాస్, పట్టణ నాయకులు మాచర్ల శ్రీనివాస్, ధర్మరాజు, రాములు, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణాచారి, ధనలక్ష్మి, షాహీన్ మాతంగి లింగయ్య, మల్లయ్య, భూక్యా ధర్మ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలలో మహిళలకు పోషక పదార్థాలు పంపిణి



మద్నూర్ /జనవరి 02 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం మెనూర్ గ్రామంలో ఉన్నటువంటి అంగన్వాడీ కేంద్రాలలో బాలింతలకు పోషక పదార్థాలు గ్రామ సర్పంచ్ అశోక్ పటేల్ పంపిణి చేశారు. శుక్రవారం రోజున మెనూర్ గ్రామంలో ఉన్నటువంటి అంగన్వాడీ కేంద్రం అలాగే ఇందిరమ్మ (సొసైటీ ) కాలనీ లో ఉన్నటువంటి అంగన్వాడీ కేంద్రానికి బాలింతలకు , చిన్న పిల్లల యొక్క తల్లిదండ్రులు హాజరు కావడం జరిగింది. సర్పంచ్ అశోక్ పటేల్ వచ్చిన బాలింతలకు బాల అమ ృతం లాంటి పోషక పదార్థాలు ఇవ్వడం జరిగింది. సర్పంచ్ మాట్లాడుతూ బాలింతలు, గరనే స్త్రీలు మంచి పోషక పదార్థాలు తిని ఆరోగ్యంగా ఉండాలని కోరారు. చిన్న పిల్లలకు ప్రతి రోజు అంగన్వాడీ కేంద్రాలకు పంపాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాలు చిన్న పిల్లలకు పాఠశాల అలవాటు ఏర్పడుతుందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో చిన్న పిల్లలకు బేసిక్ విద్యా అందించడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో చిన్న పిల్లలకు పోషక పదార్థాలు గుడ్లు, పాలు, మురుక్లు లాంటి పోషక పదార్థాలు ఇవ్వడం మూలంగా చిన్న పిల్లల పోషణ బాగుంటదని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో చిన్న పిల్లలకు ఆకర్షణ గా ఏర్పడే విధంగా అంగన్వాడీ కేంద్రాలలో గోడలపై రక రకాల చిత్రాలు వేయడం మూలంగా చిన్న పిల్లలకు ఆకర్షణ ఏర్పడటం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడీ చుట్టూ పక్కల ఎల్లప్పుడూ పరిసరాల ప్రాంతాలు శు భ్రంగా, నీటిగా ఏర్పడే విధంగా తీర్చిదిద్దటం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రానికి వచ్చిన సర్పంచ్ అశోక్ పటేల్, ఉప సర్పంచ్ మలుకు, యువ నాయకుడు కామట్ వార్ సాయిబాబా, కాంగ్రెస్ పార్టీ గ్రామ మహిళ నాయకురాలు ఎంబల్వార్ లక్ష్మి, కాంత గౌడ్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ హరీష్, కు శాలువా పూలమాల వేసి సన్మానం చేశారు. అంగన్వాడీ టీచర్లు ప్రేమల, నిర్మల, అవ్వినాష్, నైరు సాయిలు , తురాబ్ ఖాన్, అజయ్ టైలర్, తదితరులు ఉన్నారు.

## ప్రజల మనిషికి మాట్టా దయానంద్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అనిల్ చౌదరి



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 2 తల్లాడ (అక్షరం న్యూస్)ప్రజల మనిషికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ పుట్టినరోజు శు భాకాంక్షలు జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి తెలియజేశారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ భర్త ఆయన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ పుట్టినరోజు సందర్భంగా ..అనిల్ చౌదరి మాట్లాడుతూ..ప్రజల మనిషి నిరంతరం ప్రజాసేవే లక్ష్యంగా కొనసాగుతున్న మన ప్రియతమ నాయకులు డాక్టర్ మొట్ట దయానంద్ పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేశారు. మీరు ఆయురారోగ్యాలతో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, సమాజానికి మరెన్ని సేవలందించాలని మనసూార్తిగా కోరుకుంటున్నామని అన్నారు. డాక్టర్ దయానంద్ భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు లభించాలని ఆకర్షించారు.

## ఆసీస్ క్రికెటర్ ఉస్మాన్ ఖవాజా రిటైర్మెంట్?

ఆస్ట్రేలియా సీనియర్ బ్యాటర్ ఉస్మాన్ ఖవాజా అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు ప్రకటించాడు. యాషెస్ సిరీస్‌లో భాగంగా ఇంగ్లాండ్‌తో జరగనున్న ఐదో టెస్టు మ్యాచే తన చివరిదని 39 ఏళ్ల ఖవాజా వెల్లడించాడు. 2011లో ఆస్ట్రేలియా టెస్టు జట్టుకు ఎంపికైన ఖవాజా తన కెరీర్‌లో 87 టెస్టులు, 40 వన్డేలు, 9 టీ20ల్లో మొత్తం 8001 పరుగులు చేశాడు. టెస్టుల్లో 16 శతకాలు చేశాడు. ఇదిలా ఉండగా ఈ నెల 4న సిడ్నీ వేదికగా చివరి టెస్టు ప్రారంభం కానుంది.ఈ సందర్భంగా శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఉస్మాన్? ఖవాజా క్రికెట్? కెరీర్?లో తాను ఎదుర్కొన్న జాతి వివక్ష గురించి వివరించాడు. తాను నల్లజాతి క్రికెటర్?నని, ఆస్ట్రేలియా తరఫున క్రికెట్? ఆడలేనని చాలా మంది అన్నారని ఖవాజా తెలిపాడు. కానీ తాను దాన్ని సాధించి చూపించానని, అది తనకెంతో ఆనందాన్ని తెచ్చిపెట్టిందన్నాడు. అందుకు తనకు చాలా గర్వంగా కూడా ఉందని పేర్కొన్నాడు. మరోవైపు జట్టులోని కొంతమంది సభ్యులు, మీడియా వారు తనతో వివక్షపూరితంగా వ్యవహరించేవారని ఉస్మాన్? ఖవాజా చెప్పాడు. జట్టులోని ఇతర ఆటగాళ్లు గాయపడితే వారిని అయ్యో పాపం అనేవారని, వారి పట్ల సానుభూతి చూపించేవారని ఉస్మాన్? తెలిపాడు. కానీ తన విషయంలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉండేదనన్నాడు. తాను గాయపడితే తనదే తప్పన్నట్లుగా భావించేవారని పేర్కొన్నాడు. అంతేకాదు తనకు వెన్నునొప్పి వచ్చిన సమయంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నానని చెప్పాడు. అయితే ఈ విషయాల్లో తాను ఎక్కువ బాధను అనుభవించానని ఉస్మాన్? ఖవాజా తెలిపాడు. ఇతర క్రికెటర్లు తప్ప తాగి గాయపడినా వారిని ఒక్క మాట కూడా అనేవారు కాదని, అదే తన విషయంలో వేరే విధంగా ప్రవర్తించేవారని అన్నారు. మరోవైపు క్రికెట్?పై తనకున్న అంకితభావం, నిబద్ధతను శంకించారని, తన సన్నద్ధతను ప్రశ్నించారని ఉస్మాన్? వాపోయాడు. తాను ఎప్పుడూ కొంచెం భిన్నంగానే ఉన్నానని, ఇప్పటివరకు కూడా అలాగే ఉన్నానని ఖవాజా అన్నాడు. అదే విధంగా తాను కలర్? ఫుల్? క్రికెటర్‌నని చెప్పాడు. ఆస్ట్రేలియన్ క్రికెట్ జట్టు తనకు గర్వకారణం, ఆనందదాయకమని చెప్పాడు. క్రికెట్ వెలుపలి సమస్యల గురించి మాట్లాడటం తనను బహిర్గతం చేస్తుందని చెప్పాడు.పాకిస్థాన్‌లో జన్మించిన ఉస్మాన్ ఖవాజా ఆస్ట్రేలియాకు ప్రాతినిధ్యం వహించిన మొదటి ముస్లిం క్రికెటర్‌గా నిలిచాడు. క్రమంగా జాతీయ జట్టులో ప్రధాన ఆటగాడిగా మారాడు. అలా అతని క్రికెట్? కెరీర్ చాలా అరుదుగా సరళంగా సాగింది. మొదట కెరీర్ ప్రారంభంలో జట్టుకు ఎంపిక విషయంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నాడు. ఆ తర్వాత మెల్లమెల్లగా ఓపెనర్‌గా స్థానం దక్కించుకున్నాడు.

# పుతిన్ నివాసంపై డ్రోన్ దాడులు

- అమెరికాకు ఆధారాలు సమర్పించిన రష్యా
- ట్రంప్ చర్యలకు విఘాతంగా మారిన పరిస్థితులు

మాస్కో,జనవరి2: యుద్ధం ముగించేందుకు ప్రయత్నాలు జరుగుతుండగా.. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇల్లే లక్ష్యంగా డ్రోన్ దాడులు జరగడం ప్రపంచవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది. ఇది ఉద్రిక్తతలను మరింత పెంచేదిగా మారింది. ఉక్రెయిన్ దళాలు ఈ దాడికి పాల్పడ్డాయంటూ రష్యా ఆరోపించిన సంగతి తెలిసిందే. వీటిని పలు దేశాలు ఖండిస్తున్న నేపథ్యంలో.. దాడి నిజమేనని నిరూపించుకునే పనిలో పడింది రష్యా. ఇందులోభాగంగా దాడికి సంబంధించి లభ్యమైన కొన్ని ఆధారాలను అమెరికాకు అందజేసింది. ఈ మేరకు ఆ దేశ రక్షణ మంత్రిత్వశాఖ ఓ వీడియో విడుదల చేసింది. రష్యా సైనిక నిఘా సంస్థ అధిపతి అడ్మిరల్ ఇగోర్ కోస్ట్యుకోవ్ మాస్కోలోని యూఎస్ మిలిటరీ అటాచ్ అధికారులతో భేటీ అయ్యారు. ఈసందర్భంగా కోస్ట్యుకోవ్ మాట్లాడుతూ.. దాడికి ఉపయోగించిన మానవరహిత విమానం శకలాలను తాము కనుగొన్నట్లు తెలిపారు. తమ దళాలు కూల్చివేసిన అనేక డ్రోన్లలోని నేవిగేషన్ వ్యవస్థలు చెక్కుచెదరకుండా ఉన్నాయన్నారు. వీటిని తమ ప్రత్యేక నిపుణులతో పరిక్షించగా.. డ్రోన్ల దాడి లక్ష్యం నోవ్‌గొరొడ్ ప్రాంతం లోని పుతిన్ నివాసమేనని నిర్ధరణ అయ్యిందన్నారు. ఈ సందర్భంగా ఆ వివరాలన్నింటినీ కోస్ట్యుకోవ్ అమెరికాకు అప్పగించారు. ఇక, ఉక్రెయిన్ ఈ దాడి చేసిందంటూ రష్యా చేస్తున్న ఆరోపణలను ఆ దేశం ఖండించింది. నాటో దేశాలు కూడా మాస్కోకు మద్దతివ్వలేదు. మరోవైపు కీవ్ దాడికి యత్నించినట్లు ఎలాంటి ఆధారాలు లేవని యూఎస్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ కూడా వెల్లడించినట్లు మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ క్రమంలో దాడి ఆధారాలను రష్యా అమెరికాకు ఇవ్వడం గమనార్హం. ఉక్రెయిన్, రష్యా మధ్య యుద్ధం ముగించడానికి చర్యలు తీసుకుంటున్న తరుణంలో ఈ దాడితో అమెరికాకు కూడా మింగుడుపడడం లేదు. ఇది ట్రంప్ తీసుకున్న చర్యలకు విఘాతంగా మారనుంది.

# శబరిమల బంగారం చోరీ వ్యవహారం

**దొరికింది తక్కువే అన్న అనుమానంలో సిట్**

**మరింత లోతుగా దర్యాప్తునకు రంగం సిద్ధం**



తిరువనంతపురం,జనవరి2 శబరిమల ఆలయ పునరుద్ధరణ పనుల్లో చోరీకి గురైన బంగారంలో ఇప్పటివరకు దొరికినదానికంటే ఇంకా ఎక్కువే పోయి ఉంటుందని ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ అనుమానిస్తోంది. ఇప్పటి వరకుఎ రికవరీ జరిగిన సొత్తు విలును అంచనా వేస్తున్నారు. ఇంకా ఎక్కడెక్కడ ఉందా అని ఆరా తీస్తున్నారు. ముగ్గురు నిందితుల్ని తమ కస్టడీకి అప్పగించాల్సిందిగా కోరుతూ కొల్లం విజిలెన్స్ కోర్టుకు సమర్పించిన దరఖాస్తులో సిట్ ఈ అనుమానం వ్యక్తం చేసింది. 2019లో బంగారం పూత పూసిన రాగి రేకులను ఎలక్ట్రో ప్లేటింగ్ కోసం స్మార్ట్ క్రియేషన్స్ సంస్థకు అప్పగించారని సిట్ తన పిటిషన్‌లో పేర్కొంది. ఆ ప్లేట్ల మొత్తం బరువు 42.100 కేజీలు కాగా ఎలక్ట్రోప్లేటింగ్ ప్రక్రియ పూర్తైన తర్వాత మిగిలిన బంగారాన్ని నిందితులు మింగేశారని అభియోగం. ద్వారపాలక విగ్రహాల నుంచి, వాటికి సమీపంలోని రెండు స్తంభాల నుంచి బంగారం పూసిన రేకుల్ని తొలగించారని, గర్భగుడి ద్వారం నుంచి ఇలాంటి ఏడు రేకులు తొలగించి వాటికి బంగారు పూత తిరిగి పూశారని సిట్ కోర్టుకు తెలిపింది. గర్భగుడి నుంచి తొలగించిన ప్లేట్లలో రెండింటిపై విష్ణుమూర్తి దశావతారాలు చెక్కి ఉన్నాయని వివరించింది. ఎలక్ట్రోప్లేటింగ్ అనంతరం ఉన్నికృష్ణన్ పొట్టి తనకు 474.90 గ్రాముల బంగారం ఇచ్చాడని గోవర్ధన్ అనే మరో నిందితుడు తెలియజేసి ఆమేరకు సిట్‌కు బంగారం అప్పగించాడు. ద్వారపాలక విగ్రహాలపై ఉన్న బంగారు పూసిన రాగి ప్లేట్లపై వాస్తవానికి ఇంకా ఎక్కువ పరిమాణంలో బంగారం ఉందని సిట్ వెల్లడించింది. ఈ కేసులో బంగారాన్ని దొంగిలించిన వ్యక్తి, కొన్న వ్యక్తి కూడా కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీని ఎలా కలవగలిగారని ముఖ్యమంతి పినరయి విజయన్ ప్రశ్నించారు. ఈ కేసు దర్యాప్తు కేరళ హైకోర్టు పర్యవేక్షణలో జరుగుతోందని, కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నట్లు తన కార్యాలయ జోక్యమేమీ లేదని స్పష్టంచేశారు. సిట్ దర్యాప్తుపై ఇంతవరకు ఎలాంటి ఫిర్యాదులు లేవన్నారు.

# విజయవాడలో 36వ పుస్తక మహోత్సవం

**ప్రారంబించిన సుప్రీం జడ్జి శ్రీనరసింహా**

విజయవాడ,జనవరి2 విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ మైదానంలో ఏర్పాటు చేసిన 36వ పుస్తక మహోత్సవం శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. బీవీ పట్టాభిరామ్ సాహిత్య వేదికపై ఈ కార్యక్రమాన్ని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, ఉపసభాపతి రఘురామకృష్ణరాజు, సీపీఐ నేత నారాయణ, సీనియర్ జర్నలిస్ట్ కె.రామచంద్రమూర్తి, మాజీ ఎంపీ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. మాతృభాష పరిరక్షణ బాధ్యత అందరిపైనా ఉందని, పిల్లలను పుస్తకాలు చదివేలా ప్రోత్సహించాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నరసింహ అన్నారు. 'ఇలాంటి పుస్తక మహోత్సవాలను పిల్లలకు చూపించాలి. నేను కూడా చాలా మంది లాగా కాన్వెంట్ స్కూల్లో చదివాను. అప్పట్లో తెలుగులో రాస్తే నన్ను కొట్టేవారు. ఇంగ్లిష్‌లోనే లేఖ రాయమని చెప్పేవారు. అలాగే మా నాన్నకు లేఖ రేశాను.. ఆయన మాత్రం తెలుగులోనే రాయాలని చెప్పేవారు. ఆ తర్వాత తెలుగు భాష నేర్చుకుని రామాయణం, భాగవతం చదివాను. నాకు చిన్ననాటి నుంచి పుస్తకాలంటే అనుబంధం ఉండేది. పుస్తకాలు ప్రాణం పోసుకున్న జీవులు అని బావించేవాడిని. పుస్తకాలు మనల్ని ఎన్నుకుని నన్ను చదవరా! అని పిలుస్తాయి. పుస్తకాలు మనందరి మధ్యలో పెరుగుతాయి.. కొన్ని నవ్విస్తాయి, కొన్ని సీరియస్‌గా ఉంటాయి. జడ్జిమెంట్ డిసైడ్ చేసే సమయంలో రాజ్యాంగంలో ఉన్న అక్షరాలు చూస్తే ఒళ్లు పులకిస్తుంది. స్వేచ్ఛ, సమానత్వం, బంధుత్వం అని ఉంటాయి.. తెలుగు భాషతో మనకు బాంధ్యవ్యం ఏర్పడుతుంది. ఒక్కో పుస్తకం నుంచి ఒక్కో ఐడియా మన మదిలో మెదులుతుంది. విజయవాడలో 36 ఏళ్లుగా క్రమం తప్పకుండా పుస్తక మహోత్సవాలు నిర్వహిస్తున్నారంటే చాలా గొప్ప విషయం అని జస్టిస్ నరసింహ అన్నారు. పుస్తక మహోత్సవ ప్రాంగణానికి వడ్లమూడి విమలాదేవి, ప్రధాన సాహిత్య వేదికకు ప్రముఖ రచయిత డాక్టర్ బి.వి.పట్టాభిరామ్, ప్రతిభా వేదికకు ప్రముఖ ఖగోళ భౌతిక శాస్త్రవేత్త జయంత్ నార్లీకర్ పేర్లను ఈ ఏడాది పెట్టారు. ఈ నెల 12వ తేదీ వరకూ బుక్ ఫెయిర్ కొనసాగుతుంది. రోజూ మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 9 గంటల వరకు తెరిచి ఉంటుంది. శని, ఆదివారాల్లో మధ్యాహ్నం ఒంటి గంటకే ప్రారంభమవుతుందని నిర్వాహకులు తెలిపారు.

# విప్లవాత్మక నిర్ణయాలకు ఇదే సమయం !

హైదరాబాద,జనవరి2 అక్షరం న్యూస్ - :

క్యాలెండర్లు మారుతూ ఉంటాయి. అయితే ప్రజల జీవితాలు ఏ మేరకు మారాయి..ఎంతమేరకు మనం చేసిన పాలన ప్రజల ఇతోధిక అభివృద్ధికి దోహదపడిందో అన్నది పాలకులు ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఏటేటా ప్రజల జీవనం ఛిద్రం అవుతున్నా, సరైన నిర్ణయాలు తీసుకోక పోవడం వల్ల దేశం నానాటికీ దిగజారి పోతోంది. అన్ని రంగాలు కుదేలవుతున్నాయి. ప్రధానంగా విద్య,వైద్యరంగాల్లో పెనుమార్పులు ఏవీ కానరావడం లేదు. ఇదంతా కేవలం పాలకలు లోపభూయిష్ట నిర్ణయాల కారణంగానే చూడాలి. ప్రభుత్వాలు వస్తున్న ఆదయాలను అభివృద్ధి వైపు కాకుండా ఓటు బ్యాంక్‌కు ఉయోగపడే పథకాలకు మళ్లించడం వల్ల అప్పుల్లో కూరుకుపోతున్నాం. దేశం యావత్తూ ఇదే పరిస్థితి ఉంది. సంక్షేమం పేరుతో చేస్తున్న విన్యాసాల కారణంగా పురోగమనం తగ్గింది. కనీసం రోడ్లు వేయలేని దురవస్థలు చూస్తున్నాం.తెలుగు రాష్ట్రాల్లోనూ పరిస్థితులు ఆందోళనకరంగానే ఉన్నాయి. పరిశ్రమల ఏర్పాటుకానీ, ఉపాధి కల్పన కానీ ప్రజల ఆకాంక్షలకు తగ్గట్టుగాలేవు. దీంతో ప్రజల జీవన ప్రమాణాలు ఏమాత్రం పెరగడం లేదు. మరోవైపు పరిశ్రమల పేరు చెప్పి, కార్పొరేట్లకు భూ సంతర్పణ కొనసాగుతోంది. గిట్టుబాటు ధరలు లేక రైతాంగం ఆందోళన చెందుతోంది. ప్రభుత్వ వైద్య రంగాన్ని కార్పొరేట్లకు అప్పచెప్పడానికి పాలకులు పరుగులు తీస్తున్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరించే కుట్రలు ఆగలేదు. 2025లో జరిగిని తీరును చూస్తూ 2026లో ఏదో అద్భుతం జరుగుతుందని అనుకోవడానికి లేదు. నూతన సంవత్సరం 2026లోకి అడుగుపెట్టాం. గత కాలపు అనుభవాలు పాఠాలుగా మార్చుకోవడానికి, గుణపాఠాలు నేర్చుకుని ముందుకు అడుగు వేయడానికి ఇది సరైన సమయం! 2025వ సంవత్సరం మన ముందుంచిన కఠోర వాస్తవాలు నూతన సంవత్సరానికి స్పష్టమైన హెచ్చరికగా నిలుస్తున్నాయి. అసమానతలు ప్రమాదకర స్థాయికి చేరడం, నిరుద్యోగం తీవ్రమవ్వడం,




కార్పొరేట్ దురాశలతో ప్రజల జీవనాధారాలు కుదేలవడం, పాలకుల రాజకీయాలు కార్పొరేట్ల లాభాల ఆశలతో జత కలవడం ఇవన్నీ గత ఏడాది సాధారణ ప్రజల జీవితాన్ని నేరుగా ప్రభావితం చేసిన అంశాలు. దేశ సంపదలో నలభై శాతం కేవలం ఒక్క శాతం మంది వద్ద కేంద్రీకృత మవ్వడం, మరోవైపు కోట్లాది మంది కూడు,గూడు,గుడ్డ,విద్య-వైద్యం వంటి మౌలిక అవసరాలు కూడా తీరని దుస్థితి నెలకొంది. ఈ సమస్యలను పరిష్కరించాల్సిన పాలకులు దానికి భిన్నంగా తమ పాలన సాగిస్తున్నారు. విద్య, ఉపాధి రంగాలు అత్యంత దయనీయ స్థితికి చేరాయి. ఇప్పటివరకు అంతో, ఇంతో విశ్వాసం పొందిన న్యాయ వ్యవస్థ గత కాలపు ఖ్యాతి మసకబారుతుండటం ఆందోళనకర పరిణామం. నూతన విద్యావిధానం పేరుతో మూతబడిన బడులు మళ్లీ తెరుచుకోవాలని, చరిత్ర, విజ్ఞానశాస్త్రాలను పెంపొందించాలని, విద్యారంగం శాస్త్రీయ భావనలతో కొత్త పుంతలు తొక్కాలని, వేయి ఆలోచనలు వికసించి భావి తరాల ప్రగతికి బాటలు వేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. ప్రజల జీవనోపాధికి గ్యారంటీ ఇచ్చే ఉద్యోగ, ఉపాధి రంగాలు కొత్త సంవత్సరంలోనైనా పూర్తిస్థాయిలో విరాజిల్లాలన్నది ప్రజల ఆకాంక్ష! గణాంకాల మాయాజాలం కాకుండా, తమ గౌరవాన్ని కాపాడే నిజమైన అభివృద్ధి జరగాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఆర్థిక సంస్కరణలతో ఇప్పటికే అరకొరగా మారిన కార్మిక హక్కులను లేబర్‌కోడ్‌లతో పూర్తిగా దిగమింగడానికి ప్రభుత్వం సిద్ధమైంది. ఎపి రాజధాని అమరావతి నగర నిర్మాణం ఇంకా భూమి చుట్టే తిరుగోతంది. రెండేళ్లు కావస్తున్నా ఉన్న భూమితో సరిపెట్టుకోకుండా రియల్ వ్యాపారం వైపు చంద్రబాబు పరుగులు తీస్తున్నారు. వెనుకబడిన ప్రాంతాలకు నిధులు, పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల పునరావాసం వంటివి జవాబులేని ప్రశ్నలుగానే మిగిలాయి. ఈ వైఫల్యాలను ప్రశ్నించి, ప్రజలకు న్యాయం కోసం గళమిప్పే శక్తుల గొంతు నొక్కడానికి ప్రభుత్వం బరితెగించడం చూస్తున్నాం. ఇకపోతే దేశంలో దళితులు, ఆదివాసులు, మహిళలు ఎదుర్కొంటున్న దాడులకు ముగింపు పలికి, సమానత్వం నిజంగా అమలుకావాలన్నది ప్రజల ఆకాంక్ష. జల్, జంగల్, జమీన్‌పై కార్పొరేట్ ఆక్రమణలు ఆగాలి. అటవీ భూముల రక్షణ, గిరిజనుల హక్కుల పరిరక్షణ జరగాలి. పట్టణాల్లో కాలుష్యం, కొండల విధ్వంసం, ప్రక తి వనరుల దోపిడీ వంటివి కేవలం పర్యావరణ సమస్యలు కావు. ఇవి జీవన, సామాజిక న్యాయ సమస్యలు. సామాన్యులను పట్టం కట్టే పర్యావరణ న్యాయంవైపు దేశం మళ్లాల్సింది. దేశ ఎన్నికల ప్రక్రియ నూతన ఏడాదిలోనైనా నిజమైన, నిష్పక్షపాతపు ప్రజాస్వామ్యంగా మార్చాలి. దొంగ ఓట్లను, చోరబాటుదారుల ఓట్లను తొలగించాల్సిందే. అలాగే ఉచిత పథకాలను తగ్గించి, అభివృద్ధికి నిధులు వెచ్చించాలి. అదేపనిగా లెక్కుకు మించి పెన్షన్లు, తెల్ల రేషన్ కార్డులను తొలగించాలి. కొత్త సంవత్సరం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ఆశావహ మలుపు తీసుకునేలా కార్యాక్రమాలను విస్తరించాలి. కేవలం పేదలకు మాత్రమే నేరుగా పథకాలు అందించాలి. దుబారా పథకాలను తగ్గించాలి. అప్పుడే దేశం బాబుపడగలదు.

# ఇవిఎంలపై దుమారం వేళ కర్నాకలో ఊహించని షాక్

**ఇవిఎంల పనితీరుపై జనం సంతృప్తి వ్యక్తం**

**రాహుల్ తరచూ విమర్శలపై బిజెపి ఫైర్**

బెంగళూరు,జనవరి2 : ఇవిఎంలపై దుమారం రేపుతున్న కాంగ్రెస్‌కు అశనిపాతం లాంటి అనుభవం ఎదురయ్యింది. అది కూడా తమ పార్టీ అధికారంలో ఉన్న కర్నాటక నుంచే రావడం విశేషం. ఎన్నికల ప్రక్రియలో విశ్వసనీయత, ఈవీఎంల పనితీరుపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తరచూ విమర్శలు వ్యక్తం చేస్తోన్న వేళ.. కర్ణాటకలో చేపట్టిన ఓ ప్రభుత్వ సర్వే ఫలితాలు చర్చనీయాంశంగా మారాయి. ఆ సర్వేలో రాష్ట్రంలోని మెజార్టీ ప్రజలు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ లను విశ్వసిస్తున్నట్లు తేలింది. దీంతో రాహుల్ గాంధీపై భాజపా విమర్శలు గుప్పించింది. ఇవిఎంలను తప్పు పట్టడం ద్వారా రాహుల్ రాజకీయం బయటపడిందని విమర్శలకు పదను పెట్టింది. 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికలపై కర్ణాటక ప్రభుత్వ ఏజెన్సీ కేఎంఈఏ కర్ణాటక మానిటరింగ్ అండ్ ఎవల్యూషన్ అథారిటీ గతేడాది ఆగస్టులో సర్వే నిర్వహించింది. ఆ రిపోర్ట్‌ను తాజాగా విడుదల చేసింది. దీని ప్రకారం..ఈవీఎంలు విశ్వసించదగినవేనని 83.61శాతం మంది వెల్లడించినట్లు తేలింది. ఇక, ఈ యంత్రాలు కచ్చితమైన ఫలితాలను ఇస్తాయని 69.39 శాతం మంది అంగీకరించినట్లు నివేదిక తెలిపింది. దేశవ్యాప్తంగా ఎన్నికలు స్వేచ్ఛగా,



పారదర్శకంగా జరిగాయని 91.31 శాతం విశ్వసించినట్లు సర్వే పేర్కొంది. ఈ సర్వేలో 102 అసెంబ్లీ నియోజవర్గాలకు చెందిన దాదాపు 5,100 మంది పాల్గొన్నారు. బెంగళూరు, బెళగావి, కలబురగి, మైసూరు డివిజన్లలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలను సర్వే చేసి ఈ నివేదిక రూపొందించారు. ఈ సర్వే ఫలితాలపై కర్ణాటక ప్రతిపక్ష నేత, భాజపా నాయకుడు ఆర్.అశోక్ స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. భారత ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని, ఈవీఎంలు నమ్మదగినవి కావని గత కొన్నేళ్లుగా రాహుల్ గాంధీ ఒకే పాట పాడుతున్నారు. మన సంస్థలను ఆయన విశ్వసించడం లేదు. కానీ, ఆయన మాట తప్పని కర్ణాటక రుజువు చేసింది. ఎన్నికలను, ఈవీఎంలను, మన ప్రజాస్వామ్య ప్రక్రియను ప్రజలు నమ్ముతున్నారు. ఈ సర్వే కాంగ్రెస్‌కు చెంపపెట్టు. ప్రజాభిప్రాయం ఎలా ఉందో తెలిసినా.. సిద్ధరామయ్య ప్రభుత్వం మాత్రం స్థానిక ఎన్నికలను బ్యాలెట్ విధానంలో నిర్వహిస్తామని ప్రకటించడం హాస్యాస్పదం అన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నీళ్ల పేరిట రాష్ట్రాన్ని దోచుకుతున్నారు...

**బిఆర్ఎస్ పార్టీని దోషిగా ప్రజల ముందు ఉంచుతాం వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు . మహమ్మద్ ఆయుబ్**

హైదరాబాద్/ జనవరి 02 అక్షరం న్యూస్ - :

బిఆర్ఎస్ పార్టీని తెలంగాణ రాష్ట్రంలో దోషిగా నిలబెడతామని నీళ్ల పేరిట రాష్ట్రాన్ని దోచుకొని, కమిషన్ల కు కక ృతి పడి ఆంధ్ర నాయకులకు అమ్ముడుపోయిన పార్టీ బిఆర్ఎస్ అని వరంగల్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఆయుబ్ అన్నారు. ఈ సందరరేగా శుక్రవారం హైదరాబాదులో ప్రజాభవన్లో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కీలకమైన అంశం పై జరిగిన 'నీళ్లు-నిజాలు' అంశంపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. క ృష?-గోదావరి నదీజలాల నీటి కేటాయింపులు, బీఆర్ఎస్ ఆరోపణలపై చర్చ జరిగింది. డీప్యూటీ సీఎం మల్లు భట్టి, మంత్రులు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పోరేషన్ చైర్మన్లుతో పాటు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహమ్మద్ అయూబ్ మాట్లాడుతు 2014 నుంచి నేటి వరకు క ృషా?- గోదావరి నదిలో నీటి





కేటాయింపులు, బీఆర్ఎఎస్ ప్రభుత్వం హయాంలో జరిగిన ఒప్పందాలపై సీఎం అవగాహన కల్పించారని, పంచాయతీ ఎన్నికల ఫలితాలు, రెండేళ్ల ప్రభుత్వ పనితీరుని అడిగి తెలుసుకున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లకు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు.

ముఖ్యమంత్రిని మరియు పార్టీ అధ్యక్షులు మహేష్ గౌడ్ ని కలిసి జిల్లా పరిస్తుతులను వివరించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత గతంలో పరిపాలించిన టిఆర్ఎస్ పార్టీ నీళ్ల పేరిట రాష్ట్రాన్ని దోచుకుని కమిషన్ల కు కక్కుర్తి పడి ఆంధ్ర నాయకులకు సాగినంగా పొర్లి దండాలు పెట్టి దోచి పెట్టారని అన్నారు. తెలంగాణకు జరిగిన అన్యాయంపై తెలంగాణకు రావలసిన క ృష? గోదావరి జలాల వాటాపై మౌనం వహిస్తూ. ఆంధ్ర రాష్ట్రానికి లాభం చేకూర్చే విధంగా బిఆర్ఎస్ పార్టీ చేసిందని తెలంగాణ కు చేసిన ద్రోహాన్ని తెలంగాణ ప్రజానీకానికి అర్థమయ్యే విధంగా తెలంగాణ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నేత ృత్వంలో ప్రజాభవన్లో గత పాలకులు చేసిన అన్యాయాలపై ప్రజలకు జరిగిన నష్టంపై ప్రజలకు అర్థమయ్యే విధంగా పవర్ ప్రజెంటేషన్ ఏర్పాటు చేసి దీని ద్వారా ఎమ్మెల్యేలకు మంత్రులకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులకు మరియు ముఖ్యంగా నీటిపారుదల శాఖ అధికారులు అందరికీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి అన్ని విషయాలను వివరంగా వివరించడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాష్ట్ర రథసారథి మహేష్ కుమార్ గౌడ్ కి మరియు మంత్రులందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి గత పాలకులు కేసీఆర్, హరీష్ రావు చేసిన తెలంగాణ వ్యతిరేక విధానాలను ద్రోహంను గ్రామ గ్రామానికి చేరే విధంగా కార్యక్రమాన్ని రూపొందించుకుని మంత్రులు మరియు శాసనసభ్యుల మండల ఇతర ముఖ్య నాయకుల సహకారంతో టిఆర్ఎస్ పార్టీని దోషిగా ప్రజల ముందు ఉంచుతామని తెలియజేశారు.

## చేతికి గులాబీ పువ్వు...

- రోడ్డు నిబంధనలు పాటించాలని ప్రయాణికులకు విజ్ఞప్తి..
- డి టి ఓ శ్రీకాంత్ చక్రవర్తి



కరీంనగర్, తిమ్మాపూర్ జనవరి 02 (అక్షరం న్యూస్)

గురువారం నుండి ప్రారంభమైన జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీకాంత్ చక్రవర్తి కార్యాలయం సిబ్బంది వినూత్నంగా ప్రయాణికులకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. ప్రయాణికుల చేతికి గులాబీ పువ్వు ఇచ్చి రోడ్డు భద్రత గురించి అవగాహన కల్పించారు.రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా శుక్రవారం రేణికుంట టోల్ ప్లాజా సమీపంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో భాగంగా 60 కార్ల డ్రైవర్ల ను తనిఖీ చేయగా 45 మంది డ్రైవర్లు సీట్ బెల్ట్ ధరించలేదని సీట్ బెల్ట్ ధరించక పోవడం మూలంగా వాహనాల యాక్సిడెంట్ కు గురైనప్పుడు తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నందున ప్రతి వాహన డ్రైవర్ సీట్ బెల్ట్ ధరించాలనే అవగాహనను కలిగించడంలో భాగంగా పువ్వులను బహూకరించి చైతన్య పరచడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమం లో డి.టి.ఓ.శ్రీకాంత్ చక్రవర్తి, జిల్లా ఆర్.టి.ఏ మెంబర్ రాహుల్ కుమార్, యమ్.వి.ఐ.రవి కుమార్, ఏ.యమ్.వి.ఐ లు స్రవంతి ,హరితలు మరియు రక్షణ రోడ్ సేఫ్టీ ఫౌండేషన్ కో ఆరినేటర్ డాక్టర్ నీలం సంపత్ ,రవాణాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## మడిపల్లి గ్రామంలో మహిళా చైతన్య సదస్సు



కరీంనగర్/జమ్మికుంట/ జనవరి 02/అక్షరం న్యూస్ :

జమ్మికుంట మండల పరిధిలోని, మడిపల్లి గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం రోజున మహిళలు, గర్భిణీలు మరియు బాలింతలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ తిరుమల హాజరయ్యారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అపూర్వ మాట్లాడుతూ, సమాజంలో బాలికల పట్ల వివక్ష చూపడం తగదని, లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. ఎవరైనా అబార్షన్ల కోసం ఒత్తిడి తెస్తే వెంటనే '1098' నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు సరైన పోషకాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను ఆమె వివరించారు. అనంతరం మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ ఇరుగంటి శైలజ మాట్లాడుతూ, మహిళల రక్షణ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన డి.హెచ్.ఈ.డబ్ల్యు సేవలు, బాల్య వివాహ నిషేధ చట్టం, గృహహింస మరియు వరకట్న నిషేధ చట్టాల గురించి అవగాహన కల్పించారు. ప్రస్తుత కాలంలో సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తగా ఉండాలని, ఆపద సమయంలో ఉమెన్ హెల్ప్‌లైన్ 181, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, వృద్ధుల హెల్ప్‌లైన్ 14567, మరియు సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నంబర్ 1930లను సంప్రదించాలని కోరారు. మహిళలు ప్రభుత్వ పథకాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో, కిశోర బాలికలు, గర్భిణీలు, బాలింతలతో పాటు అంగన్‌వాడీ టీచర్లు బోగ కరుణ, తిరుపతమ్మ, కవిత, శారద తదితరులు పాల్గొన్నారు.

## వాల్ స్క్వాట్స్ (గోడ కుర్చీ) వ్యాయామం అసలు చేయాలి..? దీంతో కలిగే లాభాలు ఏమిటి..?

శరీర ఆరోగ్యాన్ని, బలాన్ని పెంచడానికి మనం అనేక రకాల వ్యాయామాలు చేస్తూ ఉంటాం. మనం సులభంగా చేయదగిన వ్యాయామాల్లో వాల్ స్క్వాట్స్ కూడాఒకటి. వీటిని వాల్ సిట్స్, గోడ కుర్చీ అని కూడా పిలుస్తారు. వీపును గోడకు ఆనించి, స్క్వాట్ పొజిషన్‌లోకి వంచి బాల్ ను కొంత సమయం పాటు పట్టుకుని చేసే ఈ వ్యాయామాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ముఖ్యంగా క్వాడ్రిసెప్స్, గ్లూట్స్, హామ్ స్ట్రింగ్స్, కోర్ కండరాలను బలంగా చేస్తాయి. ఈ వ్యాయామం చేయడం వల్ల ఓర్పు, స్థిరత్వం కూడా పెరుగుతుంది. ఎటువంటి పరికరాలు అవసరం లేకుండా చేసే ఈ వ్యాయామాల వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. వాల్ స్క్వాట్స్ చేయడం వల్ల మనకు కలిగే ఆరోగ్య ప్రయోజనాలు, అలాగే ఈ వాల్ స్క్వాట్స్ ను ఎలా చేయాలి.. అన్న విషయాలను ఫిట్ నెస్ నిపుణులు వెల్లడిస్తున్నారు.

### వెన్నెముక ఆరోగ్యానికి..

వాల్ స్క్వాట్స్ చేయడం వల్ల దిగువ శరీర భాగంలో ఉండే కండరాలు బలంగా తయారవుతాయి. దీంతో చలనశీలత, స్థిరత్వం పెరుగుతుంది. నడక, మెట్లు ఎక్కడం వంటి రోజువారి కదలికలను సులభంగా చేయవచ్చు. వాల్ స్క్వాట్స్ చేయడం వల్ల ఉదర, నడుము కండరాలు బలంగా తయారవుతాయి. దీంతో వెన్నెముక స్థిరత్వం పెరుగుతుంది. వెన్నునొప్పి వంటి సమస్యలు తగ్గుతాయి. వాల్ స్క్వాట్స్ చేయడం వల్ల శరీర దిగువ భాగంలో ఉండే కండరాల ఓర్పు, స్థిరత్వం పెరుగుతుంది. కండరాలు బలంగా తయారవుతాయి. దీంతో ఆటలు, శారీరక కార్యకలాపాలకు కావల్సిన శక్తి మెరుగుపడుతుంది.

# రాష్ట్ర క్రాస్ కంట్రీ ఛాంపియన్‌షిప్..





- గెలుపొందేన భద్రాద్రి జిల్లా అథ్లెట్లు....
- అభినందించిన జిల్లా క్రీడా అధికారి ఎం.పరమధామరెడ్డి...

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జనవరి 2 (అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ అద్వర్యం లో హైదరాబాద్ , గచ్చిబౌలి

అథ్లెటిక్స్ స్టేడియం లో నిన్న ముగిసిన రాస్ట్రా క్రాస్ కంట్రీ ఛాంపియన్‌షిప్లో భద్రాద్రి జిల్లా అథ్లెట్లు 19 మంది పాల్గొని మహిళల 10 కిలోమీటర్ల పరుగుపందెం విభాగంలో 25 పాయింట్లు సాధించి ఛాంపియన్‌షిప్ గెలుపొందారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె.మహీధర్ తెలిపారు.మహిళాల 10 కిలోమీటర్ల పరుగుపందెంలో పాల్వంచ కు చెందిన ఉషారాణి,అకంపాలెం కు చెందిన టబు, పాల్వంచ కు చెందిన హర్షిత, శ్యామల ,మొదటి 10 స్తనలలో మెరుగయన ఫలితాలు సాధించి ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నారని ,అంతేకాక్ భద్రాచలం కు చెందిన సరిత, కాచనపల్లి కి చెందిన దుర్గ. బాలికల 2 కిలోమీటర్లు పరుగుపందెంలో ముడు, అయిదు స్తానాలు సాధించారు అని తెలిపారు.ఈ సందర్భంగా క్రీడాకారులను మరియు కోచ్ లు నాగేందర్, యెర్రయ్య, నాగరాజు,శివ లను భద్రాద్రి జిల్లా క్రీడా అధికారి ఎం.పరంధామరెడ్డి, రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కె. సారంగపాణి, జిల్లా అథ్లెటిక్స్ అధ్యక్షుడు జి.రాధాకృష?, జాతియ్ కోచ్ నాగపురి రమేష్, స్పోర్ఆథర్టీ కోచ్ శ్రీనివాస్ అభినందించారు.



## కాంగ్రెస్ పాలనలో గ్రామాల అభివృద్ధి సూన్యం

**బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నజీర్ అహ్మద్**



మహబూబాబాద్ /కేసముద్రం /జనవరి 2/అక్షరం న్యూస్ :-గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు సంక్షేమ పథకాలు ప్రతి గడపకు అందాయని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నజీర్ అహ్మద్ అన్నారు.కేసముద్రం కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సమావేశంలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ మహా సముద్రమని అందులోకి కార్యకర్తలు రావడం పోవడం సహజమని తెలిపారు. ఎవరు పార్టీ మారిన రానున్న ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ ఘనవిజయం సాధించి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పాలనలో ప్రజలు అవస్థలు పడుతున్నారని తెలిపారు. 420 హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ నేటికీ ఒక్కటి కూడా అమలు చేయలేదని విమర్శించారు.రానున్న రోజులలో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ఎవరు కూడా కార్యకర్తలు అధైర్యపడవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి శ్రీనాథ్ రెడ్డి, కార్యదర్శి కమూటం శ్రీనివాస్, వీరు నాయక్, రవీందర్ రెడ్డి, ప్రభాకర్, సర్పంచ్ ఎదరబోయినా సూరయ్య, మోడెం రవీందర్, ప్రభాకర్గౌడ్, సంజీవ, తారాసింగ్, బానోత్ శంకర్నాయక్, తరుణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రిషిత జ్ఞాపకార్ధంగా ఇంటి నిర్మాణానికి రూ 10 వేల రూపాయలు చేయూత



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 2 (అక్షరం న్యూస్)

కూసుమంచి మండల కేంద్రంలో నివాసం ఉంటున్న దామళ్ళ గోపినాధ్ తండ్రి వెంకన్న ఇటీవల సొంత ఇంటి కల కోసం నిర్మాణం చేపట్టారు. వారికి చేయూతని అందించాలని దామళ్ళ రాజకుమార్ తండ్రి సీతారాములు (బండి) తన కుమార్తె ఐన దామళ్ళ రిషిత జ్ఞాపకార్ధంగా ఇంటి నిర్మాణం కొరకు దామళ్ళ పాపారావు (టీచర్ ) ఆధ్వర్యంలో శుక్రవారం గోపినాధ్ కుటుంబానికి రూ 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.

## ఆల్‌టైమ్ గరిష్ఠ'నికి నిఫ్టీ.. 500 పాయింట్లకు పైగా లాభపడ్డ సెన్సెక్స్

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఇవాళ భారీ లాభాలతో ముగిశాయి. ఇంటర్నేషనల్ మార్కెట్స్ నుంచి మిక్స్‌డ్ ట్రెండ్ సంకేతాలు కనిపిస్తున్నా.. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్ లాంటి దిగ్గజ షేర్లలో కొనుగోళ్ల మద్దతు సూచీలకు దన్నుగా నిలిచింది. ఎఫ్ఎంసీజీ మినహా మిగిలిన అన్ని రంగాల షేర్లలో కొనుగోళ్ల మద్దతు కనిపించింది.

ఈ క్రమంలోనే బాంబే స్టాక్ ఎక్స్చేంజ్ సూచీ సెన్సెక్స్ 500 పాయింట్లకు పైగా లాభపడగా.. నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ సూచీ నిఫ్టీ ఆల్‌టైమ్ గరిష్ఠ'లను తాకింది. సెన్సెక్స్ ఉదయం 85,259.36 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 85,188.60) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 85,812.27 వద్ద గరిష్ఠ'న్ని తాకింది. చివరికి 573.41 పాయింట్ల లాభంతో 85,762.01 వద్ద ముగిసింది. నిఫ్టీ ఇంట్రాడేలో 26,340 వద్ద గరిష్ఠ'న్ని తాకి, చివరికి 182 పాయింట్ల లాభంతో 26,328 వద్ద స్థిరపడింది.

## పోటీ పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకుఇందిరా నగర్ మసీదులో సైకిళ్లు బహుకరణ





ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జనవరి 2 (అక్షరం న్యూస్)

ఖమ్మం నగర పరిధిలో గల ఇందిరా నగర్ కాలనీ లోని ఏక్ మీనార్ మసీదులో నిర్వహించిన పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శుక్రవారం సైకిళు బహుకరించారు. పాఠశాలల్లో చదివే విద్యార్థులను ప్రతి రోజూ ఐదు పూటల నమాజ్ కు చేరువ చేయాలనే లక్ష్యంతో ఏక్ మీనార్ మసీదు కమిటీ ఆధ్వర్యంలో 40 రోజుల పోటీ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో 8 మంది విద్యార్థులు పోటీ పడగా.. అందులో నలుగురు మాత్రమే ఒక్క రోజు కూడా గైర్హాజరు కాకుండా 40 రోజులు మసీదు లో నమాజ్ కు హాజరయ్యారు. ప్రతిభ కనబరిచిన నలుగురు విద్యార్థులు సాద్ అమీన్ ఖాన్, మహ్మద్ రయ్యాన్, షేక్ ఆఖిబ్ అహ్మద్, షేక్ అమీర్ బాషా లకు మసీదు కమిటీ ఆధ్వర్యంలో సైకిళ్లను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఏక్ మీనార్ మసీద్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ యూసుఫ్ అలీ, ప్రధాన కార్యదర్శి యాకుబ్ పాషా, ఇమామ్ ఖతిబ్ హాఫిజ్ అమిరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహం కావడంలేదని మనస్థాపంతో యువకుడి ఆత్మహత్య



కరీంనగర్/ఇల్లందకుంట/జనవరి 02/అక్షరం న్యూస్:

ఇల్లందకుంట మండల పరిధిలోని భోగంపాడు గ్రామానికి చెందిన రత్న నేతాజీ (24) అనే యువకుడు వివాహం కావడం లేదని మనస్థాపనతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై ఎం క్రాంతి కుమార్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం డిసెంబర్ 30 మంగళవారం రోజున పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా గమనించిన కుటుంబ సభ్యులు హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా వైద్య సూచనల మేరకు మెరుగైన చికిత్స కోసం వరంగల్ లో ని ఎంజిఎం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం రోజున మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుడి తండ్రి రత్న సంపత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు.

# చలితో ముప్పు గుండె, మెదడు, శ్వాసకోశ సమస్యలు ఎక్కువ

**వ్యాధులపై అవగాహన కల్పించిన మెడికవర్ వైద్యులు**




రాజన్న సిరిసిల్ల, జనవరి -2 (అక్షరం న్యూస్):

చలికాలంలో గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్, శ్వాసకోశ సమస్యలు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని కరీంనగర్ మెడికవర్ వైద్యులు తెలిపారు. శుక్రవారం సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో చలికాలంలో వచ్చే వివిధ వ్యాధులపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. చలితో రక్తం చిక్కగా మారడం, రక్తనాళాలు కుంచించుకుపోవడం వల్ల గుండెపై, మెదడుపై ఒత్తిడి పెరిగి హార్ట్, బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఉంటుందని వివరించారు. చలికాలంలో ఆల్కహాల్ సేవించడం, తక్కువగా నీళ్లు తాగడం కూడా ప్రమాదకరమని, షుగర్, బీపీ స్థాయిలు పెరిగే అవకాశం ఉందని చెప్పారు. వ ృద్ధులు, పిల్లలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హైరిస్ పేషెంట్లలో చిన్న ఇన్‌ఫెక్షన్స్ కూడా నంజులాగా తయారై ప్రాణాపాయ స్థితిలోకి వెల్లే ప్రమాదముందన్నారు. స్వంత వైద్యం చేయకుండా డాక్టర్‌ను సంప్రదించి మందులు వాడాలన్నారు. ఎలాంటి ఎమర్జెన్సీ వ్యాధులకైనా మొదటి గంట గోల్డెన్ అవర్ అని ఆ సమయంలో ఆసుపత్రికి తీసుకువస్తే రిస్క్ తక్కువగా ఉండి ప్రాణాలు కాపాడేందుకు ఎక్కువ అవకాశాలు ఉంటాయన్నారు. మెడికవర్ ఆసుపత్రిలో మల్టీ ఆర్గన్ ఫెయిల్యూర్ కేసులకు చికిత్స అందించేందుకు అర్హత కలిగి 24 గంటల పాటు పనిచేసే 45 మంది వైద్యులు, క్రిటికల్ కేర్ వైద్యులతో కూడిన 5 ఐసీయూలు, ఎమర్జెన్సీ టీం కలిగిన ప్రత్యేక ఎమర్జెన్సీ విభాగం, 30 మంది కన్సల్టెంట్లు, డయాలసిస్, సిటీస్కాన్, ఎంఆర్ఐ వంటి సదుపాయాలు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాయని తెలిపారు. మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆద్వర్యంలో జరిగిన ఈ విలేకరుల సమావేశంలో కార్డియాలజిస్టు డాక్టర్ అనీష్‌పబ్బ, క్రిటికల్ కేర్ నిపుణులు డాక్టర్ ఉపెందర్‌రెడ్డి, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నాగరాజు, ఎమర్జెన్సీ ఫిజీషియన్ డాక్టర్ సత్యనారాయణ, మార్కెటింగ్ మేనేజర్ కోట కరా?కర్, లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

# యూరియా పంపిణీ కేంద్రాన్ని సందర్శించిన పోలీస్ కమిషనర్



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 2 (అక్షరం న్యూస్)

కొణిజర్ల లోని యూరియా పంపిణీ కేంద్రాలను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. సజావుగా పంపిణీ జరిగేలా చూసేందుకు ప్రాథమిక వ్యవసాయ క్రెడిట్ సొసైటీ (పిఏసిఎస్) సిబ్బంది, వ్యవసాయ అధికారి, ఎస్ హెచ్ వో,రైతులతో నేరుగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా అవసరమైన యూరియా అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకున్నారని, ఆందోళన చెందవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. లిలబ్ధిదారునికి పట్టాపాస్‌బుక్ మరియు ఆధార్ ఆధారంగా కూపన్లు జారీ చేయబడుతున్నాయని, కూపన్లు ఉన్నవారికి మాత్రమే సోసైటీలలో యూరియా జారీ చేయబడుతున్నాయని తెలిపారు.లి రైతులు పుకార్లను నమ్మకూడదని తగినంత యూరియా అందుబాటులో ఉందని నిబంధనల ప్రకారం పంపిణీ చేయబడుతుందని తెలిపారు.

# వాహనదారులు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

**ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్: రాజారెడ్డి**



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ జనవరి 2/ అక్షరంన్యూస్: వాహనదారులు ట్రాఫిక్ ని బంధనలను అతిక్రమిస్తేచర్యలుతప్పవని చట్టపరంగాకఠినచర్యలుతీసుకుంటామని ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజారెడ్డిహెచ్చ రించారు జిల్లాఎస్పీ ఆదేశాల మేరకు శుక్ర వారంఎల్లారెడ్డిపట్టణకేంద్రంలోనిఅంబేద్క ర్ చౌరస్తాలో పోలీసు సిబ్బందితో కలిసి వి స్తృత స్థాయిలోవాహనాలతనిఖీ నిర్వహిం చారు తనిఖీల్లో భాగంగా వాహనదారుల వద్ద ఉన్న రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (అర్ సీ) ఇ న్సూరెన్స్ పొల్యూషన్ సర్టిఫికేట్ డ్రైవింగ్ లైసెన్స్ తదితర పత్రాలను పరిశీలించారు వాహనాలపై ఉన్న పెండింగ్ చలాన్లు వెంట నేచెల్లించాలనివాహనదారులకు సూచిం చారు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరి గాహెల్మెట్ ధరించాలని రహదారి భద్రత అందరి బాధ్యతని ప్రమాదాలు నివారించేం దుకు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పా టించాలని సూచించారుఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి సీఐ డి రాజారెడ్డి లింగంపేట్ఎస్సై దీపక్ కుమార్ పాటు పోలీస్ సిబ్బంది పా ల్గొన్నారు

# ఇసుకను అక్రమంగా నిలువ చేస్తే చర్యలు తప్పవు

- వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి.
- అక్రమ ఇసుక దందాపై వీణవంక పోలీసుల ఉక్కుపాదం
- కొండపాకపోతిరెడ్డిపల్లిహిమ్మత్‌నగర్ శివార్లలో 15 ట్రాక్టర్‌ల ఇసుక డంపులు సీజ్



కరీంనగర్/వీణవంక/జనవరి 02/అక్షరం న్యూస్: వీణవంక మండల పరిధిలోని కొండపాక, పోతిరెడ్డిపల్లి, హిమ్మత్‌నగర్ గ్రామాల శివార్లలో అక్రమంగా ఇసుక నిల్వ చేసి తరలించేందుకు సిద్ధంగా ఉన్నారనే సమాచారం మేరకు వీణవంక పోలీస్ అధికారి ఆవుల తిరుపతి ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అనుమతులు లేకుండా నిల్వ ఉంచిన దాదాపు 15 ట్రాక్టర్‌ల మేర ఇసుక డంపులను పోలీసులు సీజ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ ఇసుకను అక్రమంగా నిల్వ చేసి, రాత్రి వేళల్లో తరలించి అధిక ధరలకు విక్రయించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. సీజ్ చేసిన ఇసుక డంపులకు సంబంధించిన పంచనామా నిర్వహించి, తదుపరి చట్టపరమైన చర్యల కోసం తహసీల్దార్ కి అప్పగించారు. అక్రమ ఇసుక తవ్వకాలు, నిల్వలు, రవాణాపై మైనింగ్ చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి, వాహనాలను జప్తు చేస్తామని వీణవంక ఎస్సై స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఆవుల తిరుపతి మాట్లాడుతూ,"అక్రమ ఇసుక దందాపై ఎలాంటి రాజీ ఉండదు. ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించే చర్యలను కట్టడి చేస్తాం. భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు'' అని హెచ్చరించారు. ఇసుక అక్రమ రవాణాపై నిరంతర నిఘా కొనసాగుతుందని, ప్రజలు సహకరించి సమాచారం అందించాలని ఆయన కోరారు.

# ఈర్ల కృష్ణ వేణికి మార్పు స్వచ్ఛంధ సంస్థ చేయూత



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 2/ వైరా (అక్షరం న్యూస్)

మార్పు స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో వైరా మున్సిపాలిటీ పరిధిలోని హనుమాన్ బజార్ కు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన మహిళా ఈర్ల కృష్ణవేణికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కూలీ పనులు చేసుకుని జీవనం సాగిస్తున్న ఈర్ల క ృష?వేణి భర్త ఈర్ల రమేష్ కిడ్నీ వ్యాదితో బాధపడుతూ ఇటీవల కాలంలో మరణించారు. భర్త అకాల మరణంతో కుటుంబ పోషణకు, ఇద్దరు ఆడపిల్లలను చదివించడానికి ఈర్ల క ృష?వేణి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయాన్ని సిపిఐ(ఎం) వైరా శాఖ సభ్యులు ద్వారా తెలుసుకున్న మార్పు స్వఛరేధ సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత శుక్రవారం స్వయంగా క ృష?వేణి ఇంటికి వెళ్ళి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందరరేగా మార్పు స్వఛరేద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగిన నేటి సామాజిక పరిస్థితులలో ఒక మహిళ ఒంటరిగా కుటుంబ బాధ్యతలు మోయడం, ఇద్దరి ఆడ పిల్లలను చదివించడం చాలా కష్టమైన విషయం అన్నారు. చిన్న సహాయం కూడా ఆపదలో ఉన్నవారికి చాలా ఉపయోగ పడుతుందని, మానవత్వంతో దాతలు ముందుకు వచ్చి ఈర్ల క ృష?వేణి కుటుంబానికి సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వఛరేద సంస్థ వ్యవస్థాపకులు గుడిమెట్ల మోహనరావు, సిపిఐ(ఎం) వైరా శాఖ కార్యదర్శి ఓర్పు సీతారాములు, శాఖా సభ్యులు వల్లెపు ఏడుకొండలు, దేవళ్ళ క్రిష?, బత్తుల ప్రమీల, దేవళ్ళ మంగ, బండారి మేఘన తదితరులు పాల్గొన్నారు.

# పల్లె దావఖానా అంగన్వాడీ కేంద్రాలు పర్శిలించిన సర్పంచ్



మద్నూర్ / జనవరి 02 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ మండలం మెనూర్ గ్రామంలోని పల్లెధావఖానా, అంగన్వాడీ కేంద్రాలను సర్పంచ్ అశోక్ పటేల్ పర్శిలించడం జరిగింది. శుక్రవారం రోజున పల్లె దావఖానా లో ఉన్నటువంటి నర్సు స్వప్న, ఆశవర్కర్ అంజవ్వ ద్వారా పల్లె దావఖానా ద్వారా గ్రామ ప్రజలకు అందుతున్నటువంటి వైద్య సదుపాయాలు నర్సు స్వప్న ద్వారా తెలుసుకోవడం జరిగింది. పల్లె దావఖానా కు వచ్చే రోగస్థులకు వైద్య బ ృందం సభ్యులు అందుబాటులో ఉండి వారికి మెరుగైన వైద్య సేవాలు అందించాలని వైద్య బ ృందం సభ్యులను సర్పంచ్ తెలియజేశారు. అక్కడే ఉన్నటువంటి అంగన్వాడీ కేంద్రం తనిఖీ చేశారు. సర్పంచ్ అశోక్ పటేల్ బాలింతలకు, గరనీ స్త్రీలకు పోషక పదార్థాలు, గుడ్లు పంపిణి చేశారు. అంగన్వాడీ కేంద్రం ద్వారా చిన్న పిల్లల్లకు పంపిణి చేసే గుడ్లు, పాలు, ముర్కులు, బాల అమ ృతం ద్వారా పిల్లల ఎదుగుదలకు ఎంతగానో ఉపయోగంలోకి వస్తాయని తెలిపారు. అంగన్వాడీ కేంద్రం చిన్న పిల్లల బేసిక్ చదువు అంగన్వాడీ ద్వారా లభ్యం కావడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడీ, పల్లె దావఖనలో సర్పంచ్ అశోక్ పటేల్, ఉప సర్పంచ్ మలుకు కు శాలువా, పూలమాల వేసి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జూబ్రే సురేష్, కామట్ వార్ సాయి బాబా, పంచాయతీ సెక్రెటరీ హరీష్, తదితరులు ఉన్నారు.

# తెలంగాణ రైజింగ్ 2047 విద్యారంగంపై డిటిఎఫ్ విద్యా సదస్సు విజయవంతం చేయండి

- డిటిఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు సార్ల సంపత్, సిహెచ్ వేణు



కరీంనగర్/ఇల్లందకుంట/జనవరి 02/అక్షరం న్యూస్:

డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్(డిటిఎఫ్) ఆధ్వర్యంలో హుజురాబాద్ లో జరగనున్న తెలంగాణ రైజింగ్ 2047 విద్యా సదస్సు విజయవంతం చేయాలని డిటిఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు సార్ల సంపత్, సిహెచ్ వేణు అన్నారు. ఇల్లందకుంట జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఆవరణంలో కరపత్రం, ఆహ్వానాన్ని ఆవిష్కరించారు. ఈ సందరరేగా అధ్యక్షులు సార్ల సంపత్ మాట్లాడుతూ పల్కల ఈశ్వర్ రెడ్డి ఉద్యోగ విరమణ సందరరేగా 04.01.2026 న సిటీ సెంట్రల్ కన్వెన్షన్ హాల్ హుజురాబాద్ లో జిల్లా విద్యా సదస్సు నిర్వహిస్తున్నామని ఈ సదస్సులో తెలంగాణ రైజింగ్ - 2047 విద్యారంగంపై ఎన్ వేణుగోపాల్ సంపాదకులు వీక్షణం ప్రసంగం, తెలంగాణ ఉద్యమ నాయకులు ప్రొఫెసర్ ఎం కోదండరాం హాజరవుతున్నారని తెలిపారు. అదేవిధంగా పల్కల ఈశ్వర్ రెడ్డి ఉద్యోగ విరమణ అభినందన సమ్మేళన కార్యక్రమం నిర్వహిస్తున్నామని కావున అత్యధిక సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఇల్లందకుంట మండల డిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి సిహెచ్ వేణు మాట్లాడుతూ ఉద్యోగులకు సంబంధించిన మెడికల్ రియంబర్స్మెంట్, జిపిఎఫ్ బిల్లులు, డి ఏ లు, సరెండర్ బిల్లులు పెండింగ్లో ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 2026 నూతన సంవత్సర సంక్రాంతి కానుకగా ఉద్యోగులకు పిఆర్సి అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సమ్మిరెడ్డి, జయప్రకాష్, సురేష్, రాధికా రాణి, , ఉమాదేవి, వీరస్వామి, లక్ష్మణ చారి, సుంకరి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.


# ఎమ్మెల్యే కృషితోనే గ్రామాభివృద్ధి

- భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు
- విప్పలమడక సర్పంచ్ హెమీమా చక్రపాణి .



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ జనవరి 2 వైరా (అక్షరం న్యూస్)

వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కృషితోనే విప్పలమడక గ్రామ అభివ ృద్ధి సాధ్యమవుతుందని ఆ గ్రామ సర్పంచ్ మేడా హెమీమా చక్రపాణి అన్నారు. విప్పలమడక గ్రామంలోని 1వ వార్డులో రెండు సీసీ రోడ్ల నిర్మాణానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.8 లక్షలు మంజూరయ్యాయి. ఈ నిధులతో సీసీ రోడ్లు నిర్మించేందుకు శు క్రవారం గ్రామ సర్పంచ్ మేడా హేమీమా చక్రపాణి శంకుస్థాపన చేశారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే క ృషితో ఇప్పటికే ఎస్సీ కాలనీలో కోటి రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం జరుగుతుందని చెప్పారు. అంతేకాకుండా ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే స్పష్టమైన హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సహకారంతో భవిష్యత్తులో గ్రామాభివ ృద్ధికి మరిన్ని నిధులు మంజూరవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. తమ గ్రామ అభివ ృద్ధికి నిధులు మంజూరు చేయిస్తున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు ఆమె ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పారుపల్లి క ృషా?రావు, తుమ్మల జాన్ పాపయ్య, మాజీ ఎంపీటీసీ ఆకుల ప్రసాద్, ఉప సర్పంచ్ బూర్గు లుర్దమ్మ, వార్డు సభ్యులు ముత్తమాల నాగజ్యోతి, పారుపల్లి నిఖిత, గరిడేపల్లి శ్రీనివాసరావు, కాశిమాల సామేలు, బూర్గు నందిని, నాయకులు కొల్లికొండ వీరభద్రరావు, వీరపనేని చెన్నకేశవరావు, దేవభక్తిని సాంబయ్య, వీరపనేని తిరుపతయ్య, దేవభక్తిని అర్జున్ రావు, బూర్గు రత్తయ్య, కొపెల అన్నపూర?రావు, బూర్గు యోహాన్, ముత్తమాల జోత్స్న, రుద్రాక్షల రాంబాబు, గరిడేపల్లి సత్యనారాయణ, మోతుపల్లి రామారావు, లింగాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: